### నల్గొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ కవితపై వేటు

నల్గొండ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ గంజి కవితపై వేటు పడింది. ఆమెను డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అవినీతి, అక్రమ వసూళ్ల ఆరోపణల మీద ఆమెపై చర్యలు తీసుకున్నారు. గంజి కవితపై సొంత శాఖ సిబ్బందే ఉన్నతాధికారులకు లేఖ రాయడం గమనార్హం. ఆమె అక్రమాలను పేర్కొంటూ ఏకంగా 9 పేజీల లేఖను వారు విడుదల చేశారు. .

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

### సంక్రాంతి వేళ శుభవార్త చెప్పిన సీఎం చంద్రబాబు

పండుగ వేళ సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, రైతులు, విద్యార్థులు, చిరు వ్యాపారులు, చిన్న కాంట్రాక్టర్లు, పోలీసు సిబ్బందికి ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు విడుదల చేస్తున్నామని నేడు ప్రకటించారు. రూ.6,700 కోట్ల మేర బకాయిలు విడుదల చేస్తున్నామని వెల్లడించారు.

సూర్యాపేట | ఆదివారం | 12-01-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 332 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## అమెరికాలో విచిత్రమైన పరిస్థితి...

### ఓవైపు కార్చిచ్చు... మరోవైపు మంచు తుపాను

- అగ్రరాజ్యం అమెరికాపై ప్రకృతి వైపరీత్యాల పంజా
- అమెరికాలో దక్షిణాది రాష్ట్రాలపై మంచు తుపాను ప్రభావం
- 3 వేలకు పైగా విమాన సర్వీసుల రద్దు
- లాస్ ఏంజెలిస్ నగరాన్ని తుడిచిపెట్టేసిన కార్చిచ్చు

జనవరి11,(నిజం చెపుతాం) అగ్రరాజ్యం అమెరికా ప్రకృతి వైపరీత్యాలతో అతలాకుతలం అవుతోంది. ప్రస్తుతం అమెరికాలో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. దేశంలో ఒక భాగంలో కార్చిచ్చు దహించి వేస్తుంటే, మరో భాగంలో మంచు తుపాను కమ్మేసింది. అమెరికాలోని దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర మంచు తుపాను పంజా విసురుతోంది. భారీగా మంచు కురుస్తుండడంతో ప్రయాణాలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. 3 వేలకు పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. వేల సంఖ్యలో విమానాలు ఆలస్యంగా ప్రయాణిస్తున్నాయి. అట్లాంటా ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులోని ఐదు రన్ వేలను మూసివేశారు. తాజా పరిస్థితులు అత్యంత దుర్భరంగా ఉన్నాయని, 1100 విమాన సర్వీసులను నిలిపివేసినట్టు డెల్టా ఎయిర్ లైన్స్ వెల్లడించింది. అటు డాలస్ లోని ఫోర్ట్ వర్త్ ఎయిర్ పోర్టు, నార్త్ కరోలినాలోని చార్లోటే డగ్లస్ ఎయిర్ పోర్టులోనూ ఇంచుమించు ఇలాంటి దృశ్యాలే కనిపించాయి. ఈ రెండు ఎయిర్ పోర్టుల నుంచి 1,200 విమాన సర్వీసులు రద్దయ్యాయి. మంచు తుపాను కారణంగా అమెరికాలో ఇప్పటిదాకా ఐదుగురు మరణించారు. అమెరికాలోని మధ్య భాగాలు, తూర్పు రాష్ట్రాల్లో చాలాచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో మైనస్ 18 డిగ్రీల సెల్సియస్ లకు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అటు, లాస్ ఏంజెలిస్ నగరాన్ని కార్చిచ్చు కబళించింది. దాదాపు 10 వేల భవనాలు అగ్నికి ఆహుతయ్యాయి. హాలీవుడ్ స్టార్లు సైతం విలాసవంతమైన భవనాలను వదిలేసి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాల్సి వచ్చింది.కార్చిచ్చు కారణంగా ఇప్పటిదాకా 11 మంది మరణించారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. దాదాపుగా రూ.13 లక్షల కోట్ల మేర ఆస్తినష్టం సంభవించిందని అంచనా.

## కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదు

### ఎక్సైజ్ శాఖ అధికారులతో రేవంత్ రెడ్డి సమావేశం

- యూబీఎల్ బీర్ల ధరల పెంపు కోసం ఒత్తిడి చేసిందన్న అధికారులు
- కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని రేవంత్ రెడ్డి స్పష్టీకరణ



హైదరాబాద్,జనవరి11,(నిజం చెపుతాం) బీరు ధరను 33.1 శాతం పెంచాలని యూబీఎల్ కంపెనీ ఒత్తిడి చేసిన అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈరోజు ఆయన ఎక్సైజ్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా యూబీఎల్ బీర్ల ధరల పెంపు కోసం ఒత్తిడి చేసిందంటూ సీఎం దృష్టికి తీసుకువచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కంపెనీల ఒత్తిడికి తలొగ్గేది లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇతర రాష్ట్రాలలో బీర్ల ధరలను పరిశీలించాలన్నారు. రిటైర్డ్ జడ్జి నేతృత్వంలోని కమిటీ నివేదిక మేరకు మాత్రమే ధరల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ఏడాదిగా ఎక్సైజ్ శాఖకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నట్లు చెప్పారు.గత బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. మద్యం సరఫరా కంపెనీల ఎంపికలో పారదర్శకత విధానం పాటించాలని సూచించారు. కొత్త బ్రాండ్ల సరఫరాకు సులభతర వాణిజ్య విధానాన్ని అనుసరించాలన్నారు. రాష్ట్రంలోకి కొత్త కంపెనీలను అనుమతించే క్రమంలో నిబంధనలు పాటించాలని సూచించారు. కొత్త కంపెనీల నుంచి దరఖాస్తుల స్వీకరణకు నోటిఫికేషన్ ఇవ్వాలని, నెల రోజుల సమయం ఇచ్చి బ్రాండ్ల పేరుతో దరఖాస్తులు స్వీకరించాలన్నారు.

## 27న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తెలంగాణ పర్యటన

- సంవిధాన్ బచావో' కార్యక్రమంలో పాల్గొననున్న కాంగ్రెస్ అగ్ర నేతలు
- రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందంటూ కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు



హైదరాబాద్,జనవరి11,(నిజం చెపుతాం) కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ ఈ నెల 27న తెలంగాణ పర్యటనకు రానున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా ప్రకటించింది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలో నిర్వహించనున్న 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో వీరు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ లేఖ రాశారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ చేస్తున్న కుట్రలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పోరాడుతుందని లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం విస్తృతమైన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.

## అల్లు అర్జున్‌కు మరో ఊరట...

- ప్రతి సండే చిక్కడపల్లి పీఎస్‌కు హాజరు కావాలనే షరతు నుంచి బన్నీకి మినహాయింపు
- భద్రతా కారణాల దృష్ట్యా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు కోరిన అల్లు అర్జున్



హైదరాబాద్,జనవరి11,(నిజం చెపుతాం) గతేడాది డిసెంబర్ 4న 'పుష్ప-2: ది రూల్' ప్రీమియర్ షో సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన కేసులో హీరో అల్లు అర్జున్‌కు మరో ఊరట లభించింది. ప్రతి ఆదివారం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వ్యక్తిగతంగా హాజరు కావాలనే షరతు నుంచి బన్నీకి నాంపల్లి కోర్టు మినహాయింపు కల్పించింది. కాగా, ఐకాన్ స్టార్ దాఖలు చేసిన రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఈ నెల 3న న్యాయస్థానం తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రతి ఆదివారం చిక్కడపల్లి పీఎస్‌లో హాజరు, రూ. 50వేల రెండు పూచీకత్తులతో పాటు సాక్షులను ప్రభావితం చేయరాదనే షరతులతో బెయిల్ మంజూరు చేసింది.



## కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ద్వేషం, హింస..

- రేవంత్ రెడ్డి ప్రోద్బలంతో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు
- రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ హింసాత్మక చర్యలకు పాల్పడుతోందని వ్యాఖ్య
- బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి పిరికిపంద చర్య అని విమర్శ
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,జనవరి11,(నిజం చెపుతాం) సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలంతోనే రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారని, దాడులకు తెగబడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ద్వేషం, హింస, విధ్వంసం ఉన్నాయని మండిపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి ఘటనపై కవిత స్పందించారు. బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ నాయకులు హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.ఈ దాడి పిరికిపంద చర్య అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెబుతున్న మొహబ్బత్ కీ దుకాన్ ఇదేనా? అని ప్రశ్నించారు. ఇలాంటి హింసా రాజకీయాలను తెలంగాణ తిరస్కరిస్తుందన్నారు. హింసకు, విధ్వంసకర చర్యలకు తెలంగాణలో తావులేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తన యువజన విభాగాన్నిగూండాల విభాగంగా తీర్చిదిద్దుతోందన్నారు. ఇలాంటి సిగ్గుమాలిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

## తెలంగాణ పదేళ్లు ప్రశాంతంగా ఉంది..

### కాంగ్రెస్ పాలనలో అరాచకాలకు చిరునామాగా మారింది: కేటీఆర్



హైదరాబాద్,జనవరి11,(నిజం చెపుతాం) పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో అరాచకాలకు చిరునామాగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి ఘటనపై కేటీఆర్ స్పందించారు. ఈ ఘటనను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్ష పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిందన్నారు.ఇందిరమ్మ రాజ్యం పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని... అక్కడ్నించి ఆ పార్టీ నేతలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. భువనగిరి కార్యాలయంపై దాడి ఘటన అత్యంత హేయమైన చర్య అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలపై, నాయకులపై, పార్టీ కార్యాలయాలపై దాడులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కార్యాలయంపై దాడులు చేసిన వారితో పాటు వారి వెనుక ఉన్న నేతలను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోం...

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి


- ఫార్ములా ఈ-కార్ రేసులో కేసు నమోదు చేస్తే లొట్టపీసు అనడమేమిటని కేటీఆర్‌పై ఆగ్రహం
- ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా కొన్ని పథకాలు ఆలస్యమవుతున్నాయని వెల్లడి

ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుంది

2

## నాలుగు నెలల్లో దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌ను నిర్ధారిస్తాం

- ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని వెల్లడి
- శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేశాక తుది నివేదికను రూపొందిస్తాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్,జనవరి11,(నిజం చెపుతాం) త్వరలో దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్ వివాదానికి తెరదించుతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ఈరోజు ఆయన హైడ్రా కార్యాలయంలో దుర్గం చెరువు పరిసరవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాలుగు నెలల్లో ఈ చెరువు ఎఫ్‌టీఎల్‌తో పాటు బఫర్ జోన్‌ను నిర్ధారిస్తామని చెప్పారు. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా నాలుగు నెలల్లో శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ణయిస్తామన్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ విషయంలో సంబంధిత ప్రభుత్వ శాఖలతో పాటు ఐఐటీ, బిట్స్ పిలానీ, జేఎన్‌టీయూ వంటి విద్యా సంస్థల ఇంజినీర్లను కూడా భాగస్వామ్యం చేస్తామన్నారు.నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, సర్వే ఆఫ్ ఇండియా, సర్వే ఆఫ్ తెలంగాణ, రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ ఇలా అన్ని శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. శాటిలైట్ ఇమేజ్, సర్వే ఆఫ్ ఇండియా రికార్డులను శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేశాక తుది నివేదికను రూపొందిస్తామన్నారు.ఇదిలా ఉండగా, దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌కు సంబంధించి గతంలో హెచ్ఎండీఏ ఇచ్చిన ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై పరిసర ప్రాంతాల నివాసితుల అభ్యంతరాలను రంగనాథ్ పరిశీలించారు. ఆ తర్వాత వారి వాదనలను రికార్డ్ చేశారు. ఈ సమావేశంలో ఆరు కాలనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోం...



హైదరాబాద్,జనవరి11,(నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిపట్ల కక్షపూరితంగా వ్యవహరించబోదని, కానీ ప్రభుత్వ సొమ్మును అప్పనంగా మింగేసిన వారిని మాత్రం వదిలేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఫార్ములా ఈ-రేస్ నిర్వహణలో అవకతవకలకు పాల్పడ్డారని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేస్తే లొట్టపీసు అంటూ కేటీఆర్ మాట్లాడాల్సిన అవసరం ఏమిటన్నారు.బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో మంత్రులు తప్పులు చేసి... ఇప్పుడు తామేదో చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరమన్నారు. మంత్రులు చెబితే తాము కొన్ని పనులు చేశామని పలువురు అధికారులు ఏసీబీ విచారణలో వెల్లడిస్తున్నారని తెలిపారు. ఫార్ములా ఈ-కేసులో చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. ఈ కేసులో ఏసీబీ కేసు నమోదు చేయగానే ఈడీ ఎంటర్ అయిందన్నారు.కేటీఆర్‌ను ఏసీబీ ఎందుకు అరెస్ట్ చేయలేదని బీజేపీ నేతలు అడుగుతున్నారని, మరి ఈడీ ఎందుకు అరెస్ట్ చేయలేదో వాళ్లు కూడా చెప్పాలని ఎదురు ప్రశ్నించారు. రైతు భరోసా విషయంలో ఎవరికీ ఆందోళన అవసరం లేదని, సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా వస్తుందని హామీ ఇచ్చారు. ఆర్థిక ఒడిదుడుకుల కారణంగా కొన్ని పథకాలు ఆలస్యమవుతున్నట్లు చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికిపాలాభిషేకం



సంస్థాన్ నారాయణపురం,జనవరి11,(నిజం చెపుతాం): నేత కార్మికులకి భరోసా కల్పించలనే సంఖల్పము తో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతన్న ల జీవితాల్లో వెలుగులు నింపడానికి చేనేత కార్మికులకు కొరకు,తిఫ్ట్ పథకం,అభయహస్తం,నేతన్న భద్రత,నేతన్న భరోసా వంటి పథకాలను ప్రవేశ పెట్టిన సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో చేనేత కార్మికులు ర్యాలీగా వెళ్లి గ్రామ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం డైరెక్టర్లు సంగీశేటి లక్ష్మి నారాయణ,వంగర రఘు చేనేత నాయకులు చిలుకూరి శ్రీనివాస్, సింగం కృష్ణ,గుర్రం సుదర్శన్,కర్నాటి నవీన్,గంజి రాములు,చిలుకూరు శ్రీనివాసులు,మాకం రామకృష్ణ,సింగం భాస్కర్,సంఘం మేనేజర్ వెంకటేశం, గుర్రం సత్యనారాయణ,దోర్నాల కృష్ణ, వీడేం వెంకటేష్,తదితర చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల ఆధ్వర్యంలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



వలిగొండ జనవరి 11 (నిజం చెపుతాం) ఏక కాలంలో చేనేత కార్మికుల రుణమాఫీ చేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది. .చేనేత అభయహస్తం పొదుపు పథకం ప్రకటించినందుకుగాను, నేతన్న భరోసా కార్మికునికి నేరుగా సంవత్సరానికి 18 వేలు మరియు 6 వేల రూపాయలు మొత్తం 24 వేల రూపాయలు ప్రకటించినందుకుగాను, నేతన్న భద్రత భీమా 18 సంవత్సరాల నుండి 100 సంవత్సరాల వరకు సహజ మరణానికి 5 లక్షల రూపాయలు ప్రకటించినందుకు మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో శనివారం చేనేత కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మరియు రాష్ట్ర చేనేత నాయకులు కమర్తపు మురళి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీత శంకర్, వేముల భాస్కర్, నానమాల ఉప్పలయ్య, బొమ్మ నరసింహ, కడవేరు యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి, చేనేత కార్మిక సంఘం మాజీ అధ్యక్షులు ఎలగందుల కృష్ణమూర్తి, కొండ లక్ష్మయ్య, చేనేత కార్మికులు గంజి రామకృష్ణ, రవ్వ జయప్రకాష్, వేముల రవీందర్, మహేశ్వరం బాలనరసింహ, వేముల నాగేష్, గంజి అశోక్, గుండు దయాకర్, ఎక్కలదేవి సిద్దయ్య, వేముల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



సంస్థాన్ నారాయణపురంసంస్థాన్,జనవరి 11,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్నా నూకం శివగంగా భర్త జంగయ్య కుమారుడు రామ్ చరణ్ కు ఆరోగ్యం బాగలేదని తెలుసుకొని బిజెపి మండల నాయకులు బండమీది కిరణ్ కుమార్ వారికి 5000 రూ ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో బండమీది రాజు నక్క రమేష్ గంజి సునీల్,ఈదుల రాకేష్,పున్న స్వామి,బొమ్మ కంటి మహేష్ కుక్కల కిరణ్,ఈదుల సతీష్,జాల నరసింహా,బొమ్మకంటి కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల గారడి మాటలతో రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ

**- రైతులకు రుణమాఫీ అనే మాట ఓ నాటకం....??**

**- రైతు భరోసా అనేది ఒక బూటకం...??**

**- అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఇచ్చిన హామీను అమలు చేయలేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.**

**మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,**

**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 11(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా ముచ్చుతోందని రైతు రుణమాఫీ పేరుతో నాటకలు ఆడుతూ రైతు భరోసా పేరుతో రైతులను బూటకపు మాటలతో మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి,భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ధ్వజంమేత్తారు. శనివారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆరు గ్యారంటీ పథకాల గారడి మాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశారని దుయ్య బడ్డారు. ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా 2 లక్షల రూపాయలు మాఫీ చేస్తామని నమ్మబలికి, కేవలం 17 లక్షల మంది రైతులకు రుణాలు మాఫీ చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి అనేక మంది రైతులు వారి రుణాల్లో బ్యాంకులో జమ చేయకుండా ఉండడంతో మళ్లీ తిరిగి రుణం పొందలేని విధంగా డిపాజిట్ అయ్యాయని ఈ పుణ్యం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని విమర్శించారు. అంతేకాకుండా అధికారంలోకి రాగానే రైతులకు 15వేల రూపాయలు రైతు భరోసా కల్పిస్తామని, కౌలు రైతులకు 12 వేలు రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు వారి ఖాతాలలో 1 రూపాయి కూడా వేయలేదని మండిపడ్డారు. మహిళలకు 2,500/- రూపాయలు,మహిళకు స్కూటీలు,తులం బంగారం ఇంత వరకు రైతులకు రైతు భరోసా ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. లగచర్ల ఘటనపై గిరిజనులకు భయాందోళనకు గురిచేసి అమాయక ప్రజలపై కేసులు పెట్టి భయానక ఆందోళన వాతావరణం సృష్టించారని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఇంత వరకు రైతుల రుణమాఫీ కాలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు బుకాసురులు లాగా భూములను కబ్జా భూమాఫియాలుగా తయారయ్యారని మండిపడ్డారు. కస్తూరిబాలో,టీచింగ్, నాన్ ఉద్యోగులకు, మునిసిపల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది లకు జీతాలు ఇవ్వక ఆరు నెలలు గడుస్తుందని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టును అనేక రకాలుగా ఇంజనీర్లు సలహాలు తీసుకొని ప్రాజెక్టును నిర్మించామని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు కట్టకుండానే ప్రాజెక్టులపై ఫోజులిచ్చుకుంటూ ఫోటోలు దిగి సాగు నీరును అందిస్తున్నట్లు ఫోజులిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1 లక్ష, 37వేల కోట్లు అప్పులు చేశారని అవి ఏం చేశారని మండి పడ్డారు. కేటీఆర్ పై కేసులు పెడుతున్నామని కార్యకర్తలను భయాందోళన వాతావరణాన్ని సృష్టిస్తున్నారని, తెలంగాణ ప్రజలపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని అధికార దురాహంకార పాలన చేస్తున్నారని వండిపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, నాయకులు డాక్టర్ రేకల శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు,కేశపట్నం రమేష్, ఆదినారాయణ,బీరు మల్లయ్య,ఎడ్ల సత్తిరెడ్డి, మజార్ పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి.ఎస్.యు.టి.ఎఫ్) ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వారోత్సవ వేడుకలు

మునుగోడు జనవరి 11(నిజం న్యూస్): మునుగోడు మండల శాఖ ఆధ్వర్యంలో చదువుల తల్లి, భారతీయ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జన్మదిన వేడుకలను టి.ఎస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కమిటీ సహకారంతో మునుగోడు మండలంలో అన్ని పాఠశాలల్లో ఉన్న మహిళా ఉపాధ్యాయులను గత మూడు రోజుల నుండి ఘనంగా సన్మానించడం జరుగుతుంది.ఈరోజు మునుగోడు లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలలో ఉన్న 22 మంది మహిళ ఉపాధ్యాయులను మరియు బొడంగిపర్తి బాలుర పాఠశాలలో ఉన్న మహిళా ఉపాధ్యాయులను కూడా సన్మానించడం జరిగింది. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో టీ.ఎస్. యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ చాలా సంవత్సరాల పోరాటం తర్వాత టీఎస్ యుటిఎఫ్ ప్రాతినిధ్యంతో గౌరవ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కృషి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా మహిళా దినోత్సవంగా జరుపుకోవడం మహిళలకు ఇచ్చే గొప్ప గౌరవంగా వారు అన్నారు.అణగారిన జాతుల అభివృద్ధి కోసం బాలికల విద్య కోసం ఆమె పోరాటం చేసిందని ఈనాటి బాలికలు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడవాలని చైతన్యంతో సమాజంలో వస్తున్న అనేక ఒడుదుడుకలను ఎదుర్కొడ్డి విద్యలో ప్రావీణ్యత సాధించాలని వారు బాలికలను ఈ సందర్భంగా కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రి భాయి పూలేగారి ఆనాటి శ్రమ ఫలితం గానే, ఈనాడు మహాళాలోకం అన్ని రంగాలలో ముందున్నారని , నేటి మహాళా లోకం సావిత్రి భాయి గారికి ఎంతగానో ఋణపడి ఉందని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన చైతన్య మూర్తి సావిత్రి భాయి పూలే అని, వారు శూద్రుల అస్పృశ్యుల, మహిళల హక్కుల కోసం పోరాటం చేశారని, స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి అని, భర్త మహాత్మా జ్యోతి రావ్ పూలే అడుగు జాడలలో నడచి బాలికల కోసం తొలి పాఠశాలను పూణె లో ప్రారంభించి బాలిక విద్య ను ఎంతగానో ప్రోత్సాహించారని అన్నారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి గేర నరసింహ మాట్లాడుతూ ఆ నాటి సమాజం ఆమెపై ఎన్నో భౌతిక దాడులకు పాల్పడినప్పటికి భయపడక, ఎంతో సాహసంతో ఉద్యమాలను నడిపి అందరికి ఆదర్శంగా నిలబడిందని, అదేవిధంగా నేటి మహిళా ఉపాధ్యాయులు వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి చైతన్యంతో విద్యార్థులను తీసిదిద్దడంలో తమదైన పాత్ర పోషించాలని వారు కోరారు.




రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి భాయి పూలే గారి జన్మ దినాన్ని రాష్ట్ర మహిళా ఉపాద్యాయ దినోత్సవంగా ప్రకటించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపల్స్ సంధ్యారాణి, రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పెరిక నరసింహ, పూర్వ ఆడిట్ కమిటీ జిల్లా బాధ్యులు గోరంట్ల సుధాకర్, మరియు మండల కార్యదర్శి కల్లూరు స్వామి, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు...

# లిటిల్ ఫ్లవర్‌లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

మిర్యాలగూడ జనవరి 11(నిజం చెపుతాం న్యూస్ )రాబోయే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ఆటస్థలం లో పిల్లలు, టీచర్లు సంయుక్తంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పిల్లలు రంగు రంగుల ముగ్గులతో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. వివిధ ఆకృతులలో మంచి సందేశానిచ్చే ముగ్గులను చాలా అందంగా వేసి, రకరకాల పూలతో అలంకరించి చూపరులను ఆకట్టు కున్నారు. ఇట్టి కార్య క్రమానికి ముఖ్య అతిథి గా మిర్యాలగూడ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ , నార్కోటిక్స్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి పర్వీన్ మేడం మరియు సహ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీమతి లావణ్య మేడం గార్లు విచ్చేశారు. ముగ్గుల పోటీల్లో న్యాయనిర్ణేతలు గా పలువురు టీచర్లు పాల్గొన్నారు. సమావేశం లో అతిథులు ప్రసంగిస్తూ పోటీలో పాల్గొనడం ముఖ్యం అని, జయాపజయాలు ముఖ్యం కాదని, చానా కష్ట పడి చదవాలని చెప్పారు. ప్రస్తుతం డ్రగ్ మహమ్మారి పిల్లలను పట్టి పీడిస్తుంది అని, దానికి చానా వరకు దూరంగా ఉంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ బాగా చదువుకొని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ. కె. కె. జయరాజన్ గారు పిల్లల చూపించిన



శ్రద్ధ, ఓపిక ను ప్రశంసిస్తూ ఇలాంటి సాంప్రదాయక కార్యక్రమాల వల్ల పిల్లలు యాంత్రిక జీవనం నుండి సాంప్రదాయక జీవితానికి దగ్గరైతారని, పండుగల యొక్క విశిష్టతను, దాని నేపథ్యాన్ని తెలుసుకుంటారని, అదే విధంగా పిల్లల్లో నిబిడీకృతమైన నైపుణ్యాతను, కళాత్మకత %బ% గ్రహించే అవకాశం కూడా పండుగలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఇంతగా శ్రమకోర్చి,ఎంతో సహనం తో పిల్లలు వేసి న ముగ్గులను చూసి, ఆనందించి, ఇంత కళ ఉన్న పిల్లలను



ఇంకా తర్ఫీదు ఇస్తే, బాగా రాణిస్తారని అన్నారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ముగ్గుల పోటీలలో విజేతలు గా నిలిచిన వారి బృందానికి అతిధుల చే బహుమతులు అందచేశారు. ఇట్టి రంగోలి కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి జిన్సీ జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్ ల తో పాటు ఇతర బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది మరియు పాఠశాల తల్లి దండ్రులు కూడా చానా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**-బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలను, దౌర్జన్యాలను ఎదిరించిన స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న**

**-వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొన్న బీసీ నేత లింగంగౌడ్**

మిర్యాలగూడ జనవరి 11(నిజం చెపుతాం న్యూస్)స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న 218వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతు ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే దక్షిణ భారతదేశంలో బ్రిటీష్ వలస పాలకుల ఆగడాలు,దౌర్జన్యాలకు వ్యతిరేకంగా



మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన రేనాటి యోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఆయన చరిత్ర చిరస్మరణీయమన్నారు. వడ్డే ఓబన్న విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ పాల్గొన్నారు.

# గిరిజన సాధికారతకు రాహుల్ గాంధీ ప్రేరణ...







**- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**

మిర్యాలగూడ జనవరి 11(నిజం చెపుతాం న్యూస్ ) నాగార్జున సాగర్ లో గిరిజన మరియు వెనుకబడిన కులాల అభ్యున్నతిపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ట్రైకార్-ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో బెల్లా నాయక్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బత్తుల లక్ష్మారెడ్డి గిరిజనుల హక్కులు పరిరక్షించడంలో ఈ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందని, కాంగ్రెస్ పార్టీ గిరిజనుల అభ్యున్నతికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అలాగే రాబోయే రోజుల్లో గిరిజన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వ సహకారంతో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు.కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డులు మరియు భవనాల శాఖ మంత్రి కొమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని శిక్షణ పూర్తి చేసిన గిరిజనులకు సర్టిఫికేట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గిరిజన నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ కుడారై ఉత్సవం

**-108 గిన్నెలతో స్వామివారికి ప్రసాదం**



మిర్యాలగూడ జనవరి 11 (నిజం చెపుతాం న్యూస్) ధనుర్మాస వేడుకల్లో రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి మందిరం శనివారం 108 గిన్నెలలో ప్రసాదాలు తయారుచేసి స్వామివారికి నివేదించారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చి తిరుప్పావై పారాయణ చేశారు కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి నరేందర్. కోశాధికారి మట్టయ్య జానకి రాముడు శ్రీనివాస బాబు, విక్రమ్, పద్మ, సీత భవాని కళ్యాణి సుకన్య తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

## ఎజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



వలిగొండ జనవరి 11 (నిజం చెపుతాం) మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామానికి చెందిన గంగాదారి ముత్యాలు చాలారోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఎజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి కృష్ణ, బొడిగె లింగస్వామి, బొడ్డుపల్లి వెంకటేష్, కలిమెర సుదర్శన్, గంధమల్ల వెంకటేష్, బొడిగె మహేందర్, గోపగోని నవీన్, గంగదారి నరసింహ, చంద్రయ్య, ఆశయ్య, శ్రీరాములు, గోపగోని సందీప్, గంగాదారి యాదయ్య, గంగాదారి శీను, పెద్దబోయిన శీను, నీళ్ళ యాదయ్య, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ యాదగిరిగుట్ట మండల,పట్టణ అధ్యక్షులుగా: గుంటిపల్లి మహేశ్వరి, కర్రె ప్రవీణ్



యాదగిరిగుట్ట,జనవరి11(నిజంచెపుతాం) బీజేపీ మండల,పట్టణ నూతన అధ్యక్షులను ఎన్నుకున్నట్లు జిల్లా సంస్థ గత ఎన్నికల అధికారి జయశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదగిరిగుట్ట మండల అధ్యక్షురాలిగా గుంటిపల్లి మహేశ్వరి, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడిగా కర్రె ప్రవీణ్ ఎన్నికైనట్లు తెలిపారు.దేశం లో బీజేపీ సాధారణ సభ్యత్వం పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలోని వివిధ మండలాలకు,పట్టణాలకు మరియు రాష్ట్రానికి అధ్యక్షుల నియామక కార్యక్రమం ప్రారంభించింది.అందులో భాగంగా యాదగిరిగుట్ట పట్టణ మరియు మండల సమావేశాలు గత వారంలో జరిగాయి. బూత్ అధ్యక్షులు,క్రియాశీల సభ్యుల అభిప్రాయాలను పార్టీ హైకమాండ్ కి పంపించగా,జిల్లా మరియు రాష్ట్ర నాయకులు వాటిని పరిశీలించి కొత్త అధ్యక్షులనుఎంపిక చేశారు.ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని, నాపై నమ్మకం ఉంచి రెండోసారి అధ్యక్ష బాధ్యతలు ఇచ్చిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నేతన్నలు

**-సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు బింగి లక్ష్మీపతి నేత**



యాదగిరిగుట్ట,జనవరి11(నిజంచెపుతాం) చేనేత కార్మికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత అభయాస్త పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలపడంతో, ఈ పథకం కింద నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం168 కోట్లు కేటాయించింది. ప్రభుత్వ ప్రకటనపై నేతా కార్మికులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు బింగి లక్ష్మీపతి నేత ఆధ్వర్యంలో చేనేత కార్మికులు సీఎం రేవంత్ రెడ్డి,చేనేత,జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికిపాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా లక్ష్మీపతి మాట్లాడుతూ.ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది నేత కార్మికులకు మేలు జరుగుతుందన్నారు.చేనేత కార్మికుల కోసంకాంగ్రెస్ ప్రభుత్వం మూడు పథకాలు అమలు చేయడంసంతోషంగా ఉందని వెల్లడించారు.కాగా అభయహస్తంపథకంలో భాగంగా నేతన్న పొదుపునిధికి రూ. 115కోట్లు,నేతన్న భద్రతకు రూ.9 కోట్లు,నేతన్న భరోసా కు రూ. 44 కోట్లు ను ప్రభుత్వం కేటాయించింది.

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



తుర్కపల్లి, జనవరి 11(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ కౌసల్య దశరథ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను విద్యార్థులు ,తల్లిదండ్రులు ఆనందోత్సాహల తో జరుపుకోవాలని,సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ ,ప్రిన్సిపల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి ,రాధా, శిరీష, శైలజ ,రాజేశ్వరి, లావణ్య, కల్పన ,జికియ ,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల దాడిని ఖండిస్తున్నాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 11(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి తీవ్రంగా ఖండిస్తుందని పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలియజేశారు. శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంపై కార్యకర్తలు దాడి చేయడానికి సిపిఎం జిల్లా కమిటీ ఖండిస్తూ ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ...రాజకీయాల్లో విమర్శ ప్రతి విమర్శ సహజమని ఆయా సందర్భాలలో పాలకులు చేస్తున్న పనులపైన విమర్శలు చేస్తుంటారని. ఆ సందర్భంలో ఏమన్నా తప్పు పదాలు మాట్లాడితే తప్పును ఎత్తి చూపేలా ఉండాలి కానీ దాడులు చేసి గాయపరిచేలా ఉండకూడదని సూచించారు.రాజ్యాంగంలోని హక్కులను అందరు గౌరవించాలని భౌతిక దాడులకు పూనుకోవడం సమంజసం కాదని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సహనం, సమన్వయం కోల్పోతే ప్రజలకు దూరం అవుతుందని తెలియజేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా శనివారం రోజు జరిగిన ఈ ఘటన విషయములో పోలీసులు నిస్పక్ష పాతంగా వ్యవహరించాలని జహంగీర్ కోరారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,కల్లూరి మల్లేశం,దాసరి పాండు ఉన్నారు.

## ఖబర్దార్ గొంగిడి సునీతా రెడ్డి.. డా.కంకల ఎలెందర్



యాదగిరిగుట్ట,జనవరి11(నిజం చెపుతాం)ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి తగిన బుద్ధి చెబుతామని కాంగ్రెస్ నాయకులు కంకల ఎలెందర్ హెచ్చరించారు. శనివారం ఓయు ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎలెందర్ మాట్లాడుతూ మా ఎమ్మెల్యే నీ రాజకీయంగా ఎదుర్కోలేక బురద జల్లాలని చూస్తున్నారన్నారు. నీతికి నిజాయితీకి మారుపేరైనా బీర్ల అయిలయ్యపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే ఆలేరు నియోజక వర్గంలో తీరుగనీయమన్నారు. బడుగు బలహీనవర్గాల నాయకుడైన మా ఎమ్మెల్యేని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక ఇలాంటి కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే సునీతకు ఎమ్మెల్యే పదవి ఊడిపోయినప్పటి నుండి మతిపోయిందని ఎద్దేవ చేశారు. ఏ ఆధారం లేకుండా మాట్లాడుతున్న గొంగిడి సునీత బేషరతుగా క్షమాపన చేయాలని డిమాండ్ చేశారు. మా నాయకుడు బీర్ల ఐలయ్య గోదావరి జలాలతో ఆలేరు నియోజకవర్గం లోని సుమారు 120 చెరువులను నింపి అన్నదాతకు అపర భగీరథుడైయ్యాడని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సునిత పేర్కొన్న పత్రాలలో నిజం లేదని, అందులో బీర్ల అయిలయ్య పేరుగాని, అయన అనుచరుల పేర్లు గాని ఉన్నట్టు నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ ఓయు ఉపాధ్యక్షుడు వెంకట్ ముదిరాజ్, డా. మహేందర్ బర్ల, డా. కుమారస్వామి, కోరె కుమారస్వామి, మహేష్, ఎన్ ఎస్ యు ఐ ఓయు నాయకులు సురేశ్, శంకర్, శివ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## త్రినిటీ విద్యాసంస్థలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ముగ్గుల పోటీలు



చౌటుప్పల్ జనవరి 11(నిజం చెపుతాం):త్రినిటీ విద్యాసంస్థలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శనివారం విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జని మంజుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉజ్జని మంజుల మాట్లాడుతూ మనం మన ఇళ్లలో రోజు ముగ్గు వేసి సంక్రాంతి పండగకు ఈ వారం రోజులు భోగి మంటలు పెద్ద ముగ్గులు వేయడంలో విశేషాన్ని గురించి వివరించారు.ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మొదటి ముగ్గురికి చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య,కాసర్ల మంజుల,కామిశెట్టి శైలజ మరియు త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీపీ కృష్ణారావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయి పులే స్ఫూర్తి తో విద్యార్థినిలు విద్యతో పాటు,సాంస్కృతిక రంగాల్లో రాణించాలి



ఆలేరు జనవరి 11 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక వి.ఆర్.జూనియర్ కళాశాలలో ఎస్.ఎఫ్.ఐ మరియు డి.వై.ఎఫ్.ఐ ఆద్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవా లలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు భారతమ్మ బట్టికారి స్వరూప లు వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ డి.వై. ఎఫ్.ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ మాట్లాడుతూ సావిత్రి భాయి పులే స్ఫూర్తి తో విద్యార్థినిలు విద్యతో పాటు సాంస్కృతిక రంగాల్లో రాణినిచినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని,ప్రస్తుతం ఉన్న సమాజం లో విద్యార్థినీలు ధైర్యంగా ముందుకు సాగాలని పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని వారు అన్నారు.తరతరాలుగా ఎన్నో వివక్షతలను అణచివేతను ఎదుర్కొని తమ సంకెళ్లను తెంచుకొని ఆధునిక సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకోవడంలో మహిళలు ఈ మధ్యకాలంలో ఎన్నో విజయాలను సాధించారని అన్నారు.మహిళలకు సమానత్వాన్ని హక్కులను కల్పించిన రాజ్యాంగం పట్ల విద్యార్థినీలు మహిళలకు అవగాహన కల్పించే విధంగా విద్యా వ్యవస్థ కృషి చేయాలని తమ హక్కులను సాధించుకునేందుకు మహిళలు సంఘటితం అయ్యే విధంగా విద్యార్థినిలు ఇప్పటినుండే చైతన్యం కలిగి భవిష్యత్తులో వచ్చే సవాళ్లను ఎదుర్కొనేందుకు విజ్ఞానాన్ని సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డి వై ఎఫ్ ఐ నాయకులు మాధానీ నవీన్,గాడిపల్లి ప్రశాంత్,రేగోటి ప్రశాంత్,ఎస్.ఎఫ్. ఐ నాయకులు కాముని ప్రణయ్,కంతి విక్రమ్,రాజు,వి.ఆర్.కళాశాల ప్రిన్సిపాల్ అయ్యప్ప,కుంతావత్ కమలాకర్,కే.మధు,ఏ.పరుషరాములు,సునంద,మదన్ ,మానస,జ్యోతి కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా గాజుల సుకన్య శ్రీనివాస్



నకిరేకల్, జనవరి 11( నిజం న్యూస్ నకిరేకల్ ):ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మరియు టిపిసిసి ఆదేశానుసారం ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ%డ% తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు నాయకత్వం లో మహిళ కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదులో తెలంగాణలో అగ్రభాగాన నిలిచిన,మహిళ కాంగ్రెస్ పార్టీ లో విశేష సేవలకు గాను ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా గాజుల సుకన్య ఎన్నికయ్యారు.ఎన్నిక కాబడిన గాజుల సుకన్యశ్రీనివాస్ ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్

రాజపేట, జనవరి11(నిజంచెపుతాం) రాజపేట మండలం బేగంపేట గ్రామంలో నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన గౌతమి(23 )మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను సామాజికవేత్త జెల్ల పరమేష్ గౌడ్ పరామర్శించి ,జెల్ల ఫౌండేషన్ యువసేన తరపున రూ.5 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జెల్ల యువసేన సభ్యులు కొండల్ రెడ్డి,బోగ నాగరాజు,జెల్ల కర్ణకార్, ఇండ్ల రామచందర్,భాస్కర్,నగేష్,ఉప్పలయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట మండల యువకులకు విజ్ఞప్తి...

### - కొండపోచమ్మ సాగర్ లో ఐదుగురు విద్యార్థులు మృతి చెందడం చాలా బాధాకరం- సీఐ రమేష్



యాదగిరిగుట్ట,జనవరి11 (నిజంచెపుతాం) సంక్రాంతి సెలవులు నేపథ్యంలో యాదగిరిగుట్ట మండలంలో పిల్లలు,యువకులు చెరువుల దగ్గరకు ఈత కోసం వెళ్లే అవకాశం ఉన్నందున.చాలా చెరువులలో జెసిబి తో మట్టి కోసం తీసిన పెద్ద పెద్ద గుంతలు కలవు కావున నీటిలో గుంతలు తెలియక మునిగే అవకాశం ఉందని కావున తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని యాదగిరిగుట్ట సీఐ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మహనీయులు వడ్డే ఓబన్న జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

### - రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 11 (నిజం చెపుతాం)శనివారం వడ్డే ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పాల్గొన్నారు.అనంతరం వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర, ఆయన జీవిత చరిత్ర ప్రాధాన్యతను తెలియజేశారు.తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రిటిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఆనాటి కాలంలోనే ఆయన నిస్వార్థంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారని అన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసు కోవాలని తెలిపారు. వడ్డెరల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో వడ్డెరల సంఘం జిల్లా నాయకులు దాసర్ల భూమయ్య, తిరుపతయ్య, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి శ్రీరామ టాకీస్ లో రామ్ చరణ్ భారీ కటౌట్

### - నాగరాజు మెగా ఫ్యాన్స్, రామ్ చరణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 11 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా మెగా ఫ్యాన్స్ రామ్ చరణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు గడ్డం నాగరాజు ఆధ్వర్యంలో వనపర్తి శ్రీరామ టాకీస్ లో గేమ్ చేంజర్ రామ్ చరణ్ కటౌట్ భారీగా నిర్మించడం జరిగింది. రామ్ చరణ్ భారీ కటౌట్ కి ఫ్యాన్స్ పూలమాలలు వేయడం జరిగింది. గేమ్ చేంజర్ చాలా అద్భుతంగా ఉంది. రికార్డులు బ్రేక్ అవుతున్నాయి. ప్రజలందరూ చూడగలరు. ఇంత పెద్ద హిట్ ఇచ్చిన మెగా ఫ్యాన్స్ అభిమానులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

# శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో కుడార్రై ఉత్సవ కార్యక్రమం లో పాల్గొన్న భక్తులు



మునుగోడు జనవరి 11 (నిజం న్యూస్):- మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో కుడార్రై ఉత్సవ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా 108 కలిశాలల్లో అయ్యగారు చేత పవిత్రమైన ప్రయాసం తయారు చేసి పూజా అనంతరం భక్తులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, ఆలయ చైర్మన్ మునుకుంట్ల కిష్టయ్య, ఆలయ గౌరవ అధ్యక్షులు పోగుల సుధాకర్ రెడ్డి, మునుకుట రాములు, బోయలింగస్వామి, హరీష్ కుమార్, చెనగోని కాటంరాజు, బూజు నూరి మాధవరెడ్డి, ములుగు శ్రీను, పంతంగి రమేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది...

# ముగ్గులు భారత స్త్రీల హస్తకళకు ప్రతిబింబాలు

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 11 (నిజం చెపుతాం)ముగ్గులు భారతీయ మహిళల హస్తకళా నైపుణ్యానికి ప్రతిబింబాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.సంక్రాంతి సంబరాలలో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జనమైత్రి క్రీడలలో భాగంగా జిల్లాలో మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీని ఎస్పీ కార్యాలయం క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. భారతీయుల సంస్కృతి సాంప్రదాయంలో ముగ్గులది ప్రధానమైన పాత్ర అని ఆయన వివరించారు.ఎలాంటి సాధనాలు ఉపయోగించకుండా మన మహిళలు మునివేళ్లతో వేసే ముగ్గులను ప్రపంచంలోని స్త్రీలంతా ఆశ్చర్యంగా చూస్తారని ఎస్పీ వివరించారు.అనాదిగా వస్తున్న ఈ కళలను ప్రోత్సహిస్తూ కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఎస్పీ సతీమణి శ్రీమతి అపర్ణ కుటుంబ సభ్యులతోపాటు పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు ఇతర ప్రాంతాలవారు ఉత్సాహంగా పాల్గొన్నారు.విజేతలకు ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పి సతీమణి శ్రీమతి, అపర్ణ , డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, మహిళ ఎస్సైలు, మహిళ, కానిస్టేబుల్, మరియు కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 11 (నిజం చెపుతాం కీర్తిశేషులు గోనూరు యాదగిరి స్మారకథం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన వనపర్తి క్రికెట్ లీగ్ సీజన్ 3 ని శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మొదటగా గోనూరు యాదగిరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు అనంతరం క్రీడాకారుల పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ స్థానిక కౌన్సిలర్లు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పీ హెచ్ సీని ప్రారంభించిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్





ఇల్లంతకుంట జనవరి 11(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీ హెచ్ సీ) కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. రూ. 1 కోటి 56 లక్షలతో పీ హెచ్ సీ భవనాన్ని నిర్మించగా,ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే.కవ్వంపల్లి సత్యనారాయణ,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి. దవాఖాన ఆవరణ,ఇన్ పేషెంట్ గదులు,ఓపీ గదిని పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రికి మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బీపీ చెక్ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, మెడికల్ ఆఫీసర్ శరణ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహనీయులు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకం

### - అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి11, (నిజం న్యూస్)మహనీయులు వడ్డే ఓబన్న జీవితం స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా వడ్డే ఓబన్న నిర్వహించిన పాత్ర, ఆయన జీవిత చరిత్రను జిల్లా వెనుకబడి తరగతుల అధికారి చదివి వినిపించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడైన వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఆయన అందించిన స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలన్నారు. తొలితరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని, ఆయన జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన విలువలు, సూచనలు పాటిస్తూ మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. మహనీయులు చేసిన గొప్ప పనులను స్మరిం చుకోవడం వల్ల వారు అందించిన స్ఫూర్తి, విలువలు తెలుస్తాయని అన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ప్రధాన సహచరుడిగా బ్రి టిష్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో ఆయన పోషించిన పాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. స్వార్థ ప్రయోజనాలతో బ్రతికే సమాజంలో ఆనాటి కాలంలోనే ఆయన నిస్వార్థంగా మంచి విలువలను పాటిస్తూ దేశం కోసం పోరాటం చేశారని అన్నారు. ఓబన్న నిరంతరం కష్టపడే తత్వంతో జీవితాంతం చెడుపై పోరాటం చేస్తూ గడిపారని ఆయన చేసిన సేవలను గుర్తు చేసు కోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి నరసింహస్వామి, జెడ్పీ సీ ఈ ఓ పురుషోత్తం, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, వడ్డెర సంఘం జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పలువురు బీసీ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారు...

### - డోర్నకల్ ఎమ్మెల్యే, విప్, డాక్టర్ రాంచందర్ నాయక్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 11,( నిజం న్యూస్)కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వద్ద నాకున్న మంచి పేరును చూసి కొంతమంది ఓర్వలేక కావాలని తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు.డాక్టర్ రాంచందర్ నాయక్ పై కావాలనివక్రబుద్ధితో,దుష్ప్రచారం చేస్తున్నారు,నాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మంచోడు, కానీ అధికారంలో వచ్చాక భూ దందాలకు అలవాటు పడ్డాడని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.నేను ఎక్కడైనా భూ ఆక్రమణలు చేసినట్లు రుజువు చేస్తే దేనికైనా సిద్ధమే. ఎమ్మెల్యేగా గెలిచిన నుండి కొంతమంది పనిగట్టుకొని మరి నాపై దుష్ప్రచారం చేస్తున్నారు.గత 20 సంవత్సరాల నుండి నేను రాజకీయాల్లో ఉన్నా.నేను ఎలాంటి వాడినో,నా వ్యక్తిత్వం ఎలాంటిదో నా డోర్నకల్ నియోజకవర్గ ప్రజలందరికీ బాగా తెలుసు.రాజకీయంగా దెబ్బ తీసే విధంగా,చెడ్డ పేరు వచ్చేలాగాకుట్రచేస్తున్నారు.భూదందాలకు పాల్పడుతున్నానని సోషల్ మీడియాలో కావాలని దుష్ప్రచారంచేశారు.సూర్యాపేటలో 2012 సంవత్సరంలో హాస్పటల్ నిర్మాణం కొరకు నేను స్థలం కొన్నాను.ఆ భూమికి సంబంధించిన భూయజమాని మరణించిన అనంతరం ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి ఈరోజు ప్రెస్ మీట్ కావాలని పెట్టించారు.ప్రెస్ మీట్ పెట్టిన ప్రముఖ వ్యక్తి అసలు పేరు సుధాకర్ రావు కానీ సూర్యాపేటలో లక్ష్మికాంతరావు గా చెలామణి అవుతున్నాడు.ఇప్పటివరకు చాలా తప్పుడు పత్రాలు తయారుచేసి లక్ష్మికాంతరావు భూ కబ్జాలకు పాల్పడుతున్నాడు.సూర్యాపేట మున్సిపల్ పరిధిలో లక్ష్మికాంతరావు చాలా భూ కబ్జాలకు పాల్పడ్డాడు.భూమి కొన్న తర్వాత భూయజమానులపై ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడంలో లక్ష్మికాంతరావు సిద్ధహస్తుడు.ఆ భూమిని సుధాకర్ రావు అలియాస్ లక్ష్మికాంతరావు తప్పుడు పత్రాలు తయారుచేసి అమ్మిన వ్యక్తి మరణించిన తర్వాత పోర్జరి సంతకాలతో తప్పుడు పత్రాలు సృష్టించి,ఆ భూమిని అక్రమంగా సొంతం చేసుకోవాలి. కుట్రలు చేస్తున్నాడు.అందులో భాగంగా ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ పై నిందలుమోపుతున్నారు.ఈరోజు వైకుంఠ ఏకాదశి సందర్భంగా డాక్టర్ రాంచందర్ నాయక్ తిరుపతి దర్శనానికి వెళ్ళినప్పుడు ఈ అసత్య ప్రచారానికి తెరలేపారు.తప్పు చెయ్యను.తల వంచను.ప్రజల కోసమేపనిచేస్తా,గెలుపు,ఓటములు రెండూచూశా,కుట్రలు అన్నిచట్టపరంగాఎదుర్కుంటా,నీతి నిజాయితీగా పోరాడుతా,నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని డాక్టర్ రాంచందర్ నాయక్ అన్నారు.స్థలం విషయంలో కోర్టులో నిజనిర్ధారణ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను అని తిరుపతి నుంచి డాక్టర్ రాంచందర్ నాయక్ తెలిపారు.

# స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితం

### - వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జనవరి 11 (నిజం చెపుతాం)శనివారం వడ్డె ఓబన్న జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. వడ్డెర లకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న పోరాటం వీరోచితమని, ఓబన్న పోరాట స్ఫూర్తిని బ, ా వి త ా ల క ు చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పురపాలక చైర్మన్ పుట్టపాకుల మహేష్, వడ్డెరల సంఘం జిల్లా నాయకులు దాసర్ల భూమయ్య, తహసిల్దార్ రమేష్ రెడ్డి, వడ్డెర సంఘం నాయకులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయసులోనే పర్యావరణ ప్రేమికుడిగా నేషనల్ అవార్డు అందుకున్న దైద హర్షిత్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 11,( నిజం న్యూస్)మానుకోట జిల్లా కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనికి చెందిన బెస్ట్ పర్యావరణ ప్రేమికుడిగా నేషనల్ అవార్డు అందుకున్న దైద హర్షిత్. హైకోర్టు జడ్జి, జబ్బార్ దస్తి శేష చేతుల మీదుగా బెస్ట్ పర్యావరణ ప్రేమికుడిగా నేషనల్ అవార్డు అందుకున్నాడు.హర్షిత్ తన తండ్రి హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నను ఆదర్శంగా తీసుకొని చిన్న వయసు నుంచే పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నాడు.వారి ఇంటికి వచ్చిన వారికి మొక్కల పంపిణి చేసే వాడు. తాను 3వ తరగతి చదివే నాటికి 10 వేల మొక్కలు పంపిణి చేస్తూ తన పుట్టిన రోజు సందర్భంగా నాటిన మొక్కలను నీరు పోస్తూ వాటిని సంరక్షిస్తున్నాడు. హర్షిత్ కు 2020లో చైల్డ్ లైన్ జిల్లా అవార్డుతోసత్కరించారు.పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడుతూనేతననైపుణ్యంతోస్టడిలైట్లు.పడవలు.టువిల్లర్స్.జెసిబి లు తయారు చేస్తూ ఉపాధ్యాయులతో పాటు చుట్టి ప్రక్కల వారి అభినందనలుపొందుతున్నాడు. తాను చేస్తున్న సేవలను గుర్తించి నేను సైతం స్వచ్ఛంధ సేవా సంస్థ వారు ప్రీమియర్ నేషనల్ అవార్డు ఇచ్చారని తెలిపారు. ఈ అవార్డు శనివారం రోజు తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం హైద్రాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు అందుకున్నానని తెలిపారు. ఈ సందర్భంగా హర్షిత్ మాట్లాడుతూ, నేను మా నాన్న ని అదర్శంగా తీసుకుని నా చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణ కోసం. మా కోసం రాబోయే భావితరాల కోసం నావంతుగా నిరంతరం నా భాద్యతగా కృషి చేస్తానని అన్నారు. ఈ అవార్డు వచ్చిన సందర్భంగా హర్షిత్ ను చాలా మంది పెద్దలు హర్షిత్ ను అభినందించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో బాపట్ల ఎమ్మెల్యే బాపట్ల



(నిజం చెపుతాం ) బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలో సిసి రోడ్లు ప్రారంభోత్సవం చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రోడ్డు ఎంతో అధ్వానంగా ఉండేయని ప్రస్తుతం కూటమి ప్రభుత్వ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు భవిష్యత్తులో అమరావతి నిర్మాణం పూర్తి చేయటం అనేక పరిశ్రమలు తీసుకురావటం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు గారి నాయకత్వంలో కోటకు ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలియజేశారుఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి.ఈ. రాజన్న, ఎంపీ రమేష్ , ఎం.పి.డి.ఒ అద్దూరి శ్రీనివాసరావు,ఈ.ఒ.పి హ.ఆర్.డి.ఐ. శ్రీనివాసరావు, ఎం.ఆర్.ఓ సుందరమ్మ, మరియు సచివాలయం సిబ్బంది,ఎం.పి.పి.యారం వనజ, గ్రామ పార్టీ అధ్యక్షులు బి. వెంకటస్వామి, పమిడి రవీంద్ర,నక్కల వెంకటస్వామి, షేక్ బాజీ కర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉత్సవ్ రన్ ను ప్రారంభించనున్న మంత్రి సుభాష్

**- మూడు రోజుల సంక్రాంతి ఉత్సవ్-2%ఖ%25 ఏర్పాట్లు సిద్ధం**



రామచంద్రపురం జనవరి 11:ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (చల్లా శ్రీనివాస్... జిల్లా ఇంచార్జ్,)జనవరి 11..నిజం చెపుతాం న్యూస్... సంక్రాంతిని పురస్కరించుకొని మన రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న సంక్రాంతి ఉత్సవ్ -2%ఖ%25 సంబరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 8 గంటలకు ఉత్సవ్ రన్ ను రామచంద్రాపురంలోని ఆర్డీవో కార్యాలయం దగ్గర నుంచి ప్రారంభమవుతుందని మంత్రి సుభాష్ వారి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఉత్సవ్ రన్ ను గౌరవ మంత్రి సుభాష్ పచ్చ జెండా ఊపి ప్రారంభించి, అందరినీ ఉత్సాహపరుస్తూ ఈ పరుగులో పాల్గొంటారు. ఉత్సవ్ రన్ ప్రారంభ సూచికగా వి.ఎస్. ఎం కళాశాల ప్రాంగణంలో మంత్రి సుభాష్ హాట్ ఎయిర్ బెలూన్లను గాలిలోకి ఎగురవేసి, సంక్రాంతి ఉత్సవ్ 2%ఖ%25 సంబరాలను ప్రారంభం చేస్తారు. ఈ కార్యక్రమానికి రామచంద్రపురం నియోజక వర్గంలోని క్రీడాకారులు, యువతీ యువకులు, మహిళలు, పిల్లలు, కార్యకర్తలు, కూటమి నాయకులు, అధికారులు, మీడియా ప్రతినిధులు ఈ ఉత్సవ్ రన్ లో ఉత్సాహంగా పాల్గొని ఆరంభ వేడుకలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వారి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

# అరుగ్యారంటీలు అమలు చేయాలని బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా



**- మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య**

తుంగతుర్తి జనవరి 11 నిజం చెపుతాంరాష్ట్రం లో అబద్దాలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారాంటిలను వెంటనే అమలు చేయాలని.. రైతు భరోసా 15000ఇవ్వాలనిడిమాండ్ చేస్తూ తుంగతుర్తి మండల కేంద్రం లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వినూత్న రీతిలో ధర్నా. రాస్త రోకో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ముందుగా పట్టణం లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. రైతు భరోసా పేరుతో రైతులను మోసం చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములు గౌడ్. దొంగరి శ్రీనివాస్. మట్టిపల్లి శ్రీశైలం.. గాజుల యాదగిరి. కొండగడుపుల నాగయ్య.. లాకావత్ దశరద.. వీరన్న నాయక్.. విజయ్ నాయక్. తెడ్డు హరిబాబు.. దూదిగాని లింగయ్య.. గునిగంటియాదగిరి. గుండాగానీ సూర్యప్రకాష్.. వెలుగు భాస్కర్. మట్టిపెల్లి వెంకట్ జటంగి రవి. గుగులోతు రవి. వెంకట్ నర్సు.. మల్లెపాక రాములు. గుడిపాటి వీరయ్య. వీరునాయక్. శంకర్ నాయక్.. కొల్లూరి మహేందర్. అంగోతు నరేష్ గుగులోతు విరోజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# ఆశా వర్కర్లకు చీరల పంపిణీ

నెరేడుచెర్ల జనవరి 12 నిజం చెపుతాం న్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతులు అందజేసిన చీరలను శనివారం మున్సిపల్ చైర్మన్ బచ్చులకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలకసరితలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆశా వర్కర్ల సేవలను గుర్తించి చీరలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ వేమూరి నాగవేణి మాజీ సర్పంచ్ కొనతం సత్యనారాయణ రెడ్డి న్యాయవాది సుంకరి ప్రదీప్తి సుబ్బారావు పూర్ణ తిరుపతమ్మ ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

# వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎంపీడీవో కార్యాలయం అధికారులు సిబ్బంది

నిజం న్యూస్ బిక్కవోలు మండల ప్రతినిధి జనవరి 11 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం ప్రముఖస్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా మండల పరిషత్ పరిపాలన అధికారి వి.డి. రత్నకుమార్ మరియు మండల పరిషత్ సిబ్బంది, చిన్నారులు ఆయన చిత్రపటానికి పూలమానులువేసినివాళులర్పించి,ఆయనను స్మరించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం ప్రారంభానికి ముందు 1857లో భారతదేశంలోని బ్రిటిష్ పాలన వ్యతిరేకంగా జరిగిన ప్రతి ఘటనలో వడ్డే ఓబన్న ముఖ్యపాత్ర పోషించారన్నారు. స్వతంత్ర సంగ్రామంలో ఒక అధ్యాయంగా నిలిచి, వడ్డే ఓబన్న లోని ప్రజాస్వామ్య విలువలు, ధైర్య సాహసలను ప్రజలకు తెలియచేయాలనే లక్ష్యంతో ఆయన జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించాలని నిర్ణయించడం శుభ పరిణామం అనితెలిపారు. 1807 సంవత్సరం, జనవరి 11న నంద్యాల జిల్లా,సంజమల



మండలంలో నొస్సం గ్రామంలో జన్మించిన వడ్డే ఓబన్న బ్రిటిష్ పాలకుల నుంచి పేద రైతులు, గ్రామస్తులు హక్కులను కాపాడటంలో అసమానమైన పోరాటం చేశారన్నారు. బ్రిటీష్ వారిపై వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటంలో వడ్దే, బోయ, యానాది, చెంచు వంటి ఇతర సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులను భాగస్వామ్యం చేసుకుని ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు.ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా వడ్డెర సంఘంలో ఆయనకున్న గౌరవం మరింత పెరిగి, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడిగా, సామాన్యుల హక్కులు కోసం చేసినపోరాటంలో గొప్ప నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. ఓబన్న పుట్టినరోజును కేవలం ఒక జయంతి కార్యక్రమంగా జరుపుకోకుండా బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన స్వాతంత్ర పోరాటంలో ధైర్య సహసాలు, ప్రజా ప్రయోజనం కోసం చేసిన కృషి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి వి.డి. రత్నకుమార్ మరియు మండల పరిషత్ సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు

# కాకినాడ జిల్లా ప్రెస్‌క్లబ్ సర్వసభ్య సమావేశం

**- ఫిబ్రవరి 5న ప్రెస్ క్లబ్ ఎన్నికలు.**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా): కాకినాడ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌కు ఫిబ్రవరి 5న ఎన్నికలు నిర్వహించేందుకు 10 మంది సభ్యులతో కూడిన గవర్నింగ్ బాడీ కమిటీ నిర్ణయించింది. సంజయ్‌నగర్ రెవెన్యూ కాలనీ లోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో సీనియర్ పాత్రికేయులు స్వాతి ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ సమావేశంలో పలు మీడియా సంస్థల ప్రతినిధులు ఎల్ శ్రీనివాస్, దుర్రానీ, నవీన్ రాజ్,అంజిబాబు, శివన్నారాయణ రెడ్డి, సాయినాద్, దుర్గారావు, ఎస్ టి మూర్తి పాల్గొని పలు తీర్మానాలను ఆమోదించారు. ప్రెస్‌క్లబ్ సభ్యత్వానికి సంభందించిన అర్హుల జాబితాను పరిశీలించేందుకు ముగ్గురు సభ్యులు అంజిబాబు, దుర్గారావు, ఎస్‌టి మూర్తి లతో కూడిన తాత్కాలిక సబ్ కమిటీని గవర్నింగ్ బాడీ నియమించింది. ప్రభుత్వం నిబంధనల మేరకు నిరంతరం ప్రచురితమయ్యే పత్రికలు, మరియు సాటిలైట్ చానల్స్, ప్రచారం అయ్యే కేబుల్ టెలివిజన్ ఛానల్స్‌లలో పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులు, కెమెరామెన్‌లు, ఫొటో గ్రాఫర్లను ప్రెస్‌క్లబ్ క్రియాశీలక సభ్యత్వానికి అర్హులుగానూమిగిలిన వర్కింగ్ జర్నలిస్ట్ లకు సాధారణ సభ్యత్వం ఇచ్చేందుకు గవర్నింగ్ బాడీ నిర్ణయించడం జరిగింది. అర్హులైన సభ్యులందరితో జనవరి 28వ తేదీన ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు, ఫిబ్రవరి 5న ఎన్నికలు నిర్వహించి 7వ తేదీన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించడం జరిగింది. ఎన్నికల్లో పాల్గొనే అసక్తిగల వర్కింగ్ జర్నలిస్టులు విధిగా తమ సభ్యత్వ దరఖాస్తును కమిటీ సభ్యులకు అందజేయాల్సిందిగా కోరారు. అనంతరం ఎన్నికల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలియజేశారు.

# ఫేక్ పాస్ బుక్ తో అక్రమంగా... భూమి కబ్జా?

**- సూర్యాపేట నడిబొడ్డులో కోట్లాది రూపాయలకు వల.**

**- సర్వే నెంబర్232 పై జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ విచారణ చేపట్టాలి**

**- మా భూమి తనదంటూ కబ్జా చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసిన బాధితుడు గుండపనేని సుధాకర్ రావు**

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 11 నిజం చెపుతాం అధికార పార్టీలో ఉంటే తాను ఏం చేసినా చెల్లుతుందని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభుత్వ విప్పు ఫేకు పాస్ బుక్ తో డాక్యుమెంట్సు సృష్టించి అక్రమంగా భూమిని కబ్జా చేసి కంచె వేసి ఆక్రమించుకోబోతుండగా నిజమైన యజమాని గుండపనేని సుధాకర్ రావు శనివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సుధాకర్ రావు విలేకరులతో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్లో 232 సర్వే నెంబర్లు 50 గుంటల భూమిని తాను 1990లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2010లో రిటైర్డ్ ఎమ్మార్వో సుందర్ జారీ చేసిన ఫేక్ పాస్బుక్ తో అక్రమ డాక్యుమెంటేషన్ చేయించుకుని డాక్టర్ రామచందర్ నాయక్ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి తమ భూమి పైకి వచ్చి ఆక్రమించుకుంటు దౌర్జన్యం చేస్తున్నాడని ఆరోపించారు. సదరు పాసుబుక్కును రద్దు చేస్తూ నాటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ శ్యామ్ రిజ్వే రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై 2016లో ఇలాగే డాక్టర్ రామ్ చందర్ నాయక్ తమ భూమిపైకి రాగా ఆయనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు అయినట్లు తెలిపారు. ప్రస్తుతం అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ఎవరి భూమియైన తాను కబ్జా చేయవచ్చని దురాలోచనతో తమ భూమి పైకి వచ్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు ప్రజా ప్రతినిధి వారం రోజులుగా తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఈ విషయమై తమ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న డాక్టర్ రామచందర్ నాయక్ పై ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కు ఫిర్యాదు చేయనున్నట్లు వివరించారు. సదరు భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు మా పేర ఉన్నాయని మేము మా కుమార్తె చదువు కోసం లోన్ కూడా తీసుకున్నట్లు వివరించారు.



ప్రస్తుతం ఆ భూమి తనదంటూ రామచందర్ నాయక్ ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడం అన్యాయం దుర్మార్గం అన్నారు. జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు..

# కోదాడ పట్టణ కేంద్రంలో ఘనంగా వడ్డెర ఓబన్న 218 వ జయంతి వేడుకలు

కోదాడ, జనవరి 11 (నిజం చెపుతాం) వడ్డెర సంఘం నియోజక వర్గ అధ్యక్షుడు చింతల నాగేశ్వర రావు అధ్యక్షత న జరిగిన ఈ సమావేశానికి ఒంటి పులి గోపయ్య వంటిపులివెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సంధర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ,వడ్డెర ఓబన్న 1807జనవరి 11 న నంద్యాల జిల్లా, సంజామల మండలం నోస్సం గ్రామంలో జన్మించారు. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ దురాగతాలను ఎదురొడ్డి నిలిచిన వీరుడు వడ్డెర ఓబన్న..... ఆనాటి రేనాటి వీరుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి కి కుడి భుజంగా, సర్వ సైన్యాధ్యక్షుడుగా 9000 మంది సైనికులను ముందుండి నడిపిన గెరిల్లా యుద్ధ వీరుడు వడ్డెర ఒబన్న 1846జూలై లో నంద్యాల జిల్లా కోవెల కుంట్ల సబ్ ట్రెజరీ పై తన సైన్యంతో దాడిచేసి, కొల్లగొట్టిన ధనాన్ని పేద రైతులకు పంచిన మానవతా వాది వడ్డెర ఒబన్న... వడ్డెర ఒబన్న జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల వడ్డెర కులస్తుల తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి కృషిచేసి జరుపటి జైపాల్ కి కార్పొరేషన్ చైర్మన్ గా నియమించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ఉత్తం పద్మావతి కి వడ్డెర కులస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో, చింతల లింగయ్య, వేముల వెంకయ్య వంటిపులి శ్రీను, బత్తుల ఉపేందర్, ఉప్పతల శ్రీనివాస్, ఓర్సు దుర్గారావు, బండ్ల దాసు ఉప్పతల కోటేశ్వర రావు, వేముల బాలయ్య



, దేవరంగుల శ్రీను, చల్లా సూర్యం, వేముల రాము, వల్లెపు వీరయ్య, ఉప్పతల చిన్న లింగయ్య, గుంజి సైదులు, చింతల రమేష్, పందిబోటు దుర్గారావు, రమేశ్ మరియు వడ్డెర కులపెద్దలు పాల్గోన్నారు.

# కోదాడలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

**- కోదాడలో ఉత్సాహంగా రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు-**

**- కోదాడలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయం**

**- కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు-**

కోదాడ, జనవరి 11(నిజం చెపుతాం) కోదాడలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు పట్టణంలోని స్థానిక తేజ పాఠశాల ఆవరణలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కాగా ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు హాజరై ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుంది అన్నారు. కోదాడ ప్రాంతం నుంచి ఎంతమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలో రాణిస్తున్నారని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో వారిని ప్రోత్సహిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. మొట్టమొదటిసారిగా రాష్ట్రస్థాయి పోటీలను కోదాడలో పెట్టినందుకు జాతీయస్థాయి క్రీడాకారిని పోటీల నిర్వాహకులు పాలడుగు ఖ్యాతిని అభినందించారు. అనంతరం తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి మొదటిరోజు మొత్తం 120 మంది హాజరయ్యారని జూనియర్ సీనియర్ క్యాటగిరిలో మెన్ అండ్ ఉమెన్ కు అదేవిధంగా యూత్ విభాగంలో బాయ్స్, గర్ల్స్ కు పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం వేళా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి పాల్గొని మొదటిరోజు పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు,రాష్ట్ర నాయకులు మహబూబ్ జానీ, మేకల వెంకట్రావు,తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్




వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వెయిట్ లిఫ్టింగ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లారావు, జానకి రామయ్య, హనుమంత రాజు, శివ, కృష్ణమూర్తి, శ్రీనివాస్, శివ గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజం చెపుతాం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సీఐ.జి చరమందరాజు



హుజూర్ నగర్ జనవరి 11 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ సిఐ ఆఫీస్ లో నిజం చెపుతాం న్యూస్ క్యాలెండర్ ను సీఐ జి .చలమందరాజు ఆవిష్కరించారు సిఐ. జి చరమందరాజు మాట్లాడుతూ అక్షరంతో సహజ సేవ చేస్తున్న నిజం చెపుతాం న్యూస్ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై ప్రత్యేక కథనాలతో ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో సిఐ. జి చరమందరాజు. నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ ప్రతినిధి బండి నాగేశ్వరరావు మరియు ఉదయం పత్రిక ప్రతినిధిబొడ్డు గోవిందరావు పాల్గొన్నారు

# గుంజ వెంకటరమణపార్థిక దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



హుజూర్ నగర్ జనవరి 11 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణంలోని ఎస్డబ్ల్యుసి గోదాం హమాలీ యూనియన్ ఉపాధ్యక్షులు గుంజా వెంకన్న ,తల్లి అయినా స్వర్గీయ గుంజ వెంకటరమణ ఘనంగా నివాళులర్పించిన, క ఐఎన్టియుసి నాయకులు, పట్టణ శ్రామిక నగర్ లోగత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గుంజ వెంకటరమణ మృతి పట్ల చింతిస్తూ వారి యొక్క, పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు చింతకాయల రాము, చిట్యాల అమర్నాథరెడ్డి, ఎడ్ల విజయ్, మేళ్లచెరువు మొక్కంటి, కందుల వెంకన్నగుంజే వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# కల్లూరు లో ప్రారంభమైన రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు



నేరేడుచర్ల: జనవరి 12 నిజం చెపుతాం న్యూస్సూ ర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చలసాని శ్రీనివాసరావు, చలసాని .రాజీవ్ (%చీ=×%), హుజూర్ నగర్ సిఐ చరమందరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కల్లూరు గ్రామంలో నిర్వహించే కబడ్డీ పోటీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుండి కబడ్డీ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం కబడ్డీ పోటీలను చూసి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కల్లూరు గ్రామానికి వస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, లచ్చయ్య, రామారావు, పట్టయ్య, మాధవరావు, సత్యనారాయణ, భాస్కరరావు, జ్యోతి బాబు, సురేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, వినోద్, హుస్సేన్, ప్రేమ్ కుమార్, గురవయ్య, హరికృష్ణ, భార్గవ్, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమం...

నెరేడుచెర్ల జనవరి 12 నిజం చెపుతాం న్యూస్: జై వాసవి జై జై వాసవిఈరోజు 11/01/2025 వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీ కార్యక్రమం జరుపరైనది ఇట్టి కార్యక్రమానికి పాల్గొన్నవారు అధ్యక్షులు ఈగ శ్రీనివాసరావు సెక్రటరీ అయిత కృష్ణ సుమంత్, గర్ని జ్యోతి ట్రెజరర్ నకరికంటి వంశీకృష్ణ చెరుకు కవిత, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు %జూతీశీ104 ~ూ% గర్ని అరుణకుమారి డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్ డిస్టిక్ చైర్మన్ కందిబండ శ్రీనివాసరావు, డిస్టర్బ్ చైర్మన్ కందిబండ వాసంతి, జూలూరి అశోక్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు %జూక్% సోమప్ప చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ పాల్వాయి గోపాలకృష్ణ ఊటుకూరు నటరాజ్ మురారి శెట్టి రమేష్ గుంటూరు మధు పోలిశెట్టి



సంధ్య గరినే రాధిక కంది బండ నర్మద రాచకొండ ధనమ్మ రాచకొండ, శోభా రాణి కందిబండ హరి ప్రసాద్, కందిమండ రోజా కొత్త పద్మ కందిబండ రజిని వెంపటి వెంకన్న,కరుణ,కొత్త మాధురి1%ర్% ఫస్ట్ ప్రైజ్ మా శెట్టి నర్మద 2 సెకండ్ ప్రైజ్ జె శివాని 3 తరుదు ప్రైస్ %ు%ఉష శ్రీ కన్సలేషన్ ప్రైజెస్ 1%ూ% అనంతలక్ష్మి 2 %+% స్వప్న 3 %జీ% సాయి తులసి లు గెలుపొందినారు దాతలు ఫస్ట్ ప్రైస్ రాచకొండ శోభారాణి సెకండ్ ప్రైజ్ రాచకొండ శ్రీనివాసరావు థర్డ్ ప్రైజ్ కొత్త లక్ష్మణ్ కన్సలేషన్ బహుమతులు 1 జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు 2 మా శెట్టి అమరలింగం 3 కంది బండ శ్రీనివాసరావుపాల్గొన్నారు.

# సనా ఇంజనీరింగ్ కాలేజీలో సంక్రాంతి సంబురాలు

కోదాడ, జనవరి 11 (నిజం చెపుతాం) కోదాడ పట్టణం లోని సనా ఇంజనీరింగ్ కాలేజీలో సంక్రాంతి సంబురాల లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల ప్రారంభానికి ముఖ్య అతిథిగా కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు సనా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ యం.డి. నౌమన్ , యం.డి. అహ్మద్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం దాదాపు 100 మంది విద్యార్థినులు వేసిన ముగ్గులను సందర్శించారు. అలాగే భోగి మంటలు పెట్టి, గంగిరెద్దు ఆడిన ఆటను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం క్రితం సనా ఇంజనీరింగ్ కళాశాలకు న్యాక్ గ్రేడ్ వచ్చినందుకు గాను




కళాశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం సావిత్రి భాయి పూలే, షేక్ ఫాతిమా జయంతి వేడుకలకు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి సి. హెచ్. లక్ష్మినారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు , వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. ఎస్. నాగప్రసాద్, హెచ్. ఓ. డి.లు,బి.నాగేందర్, యం. సురేష్, యం. డి. జానీ పాషా, ఎస్.కె. రఫీయసుల్తానా, బి. జ్యోతిర్మయి, సూపర్వైజర్ ఇమ్రాన్ , ముఖ్య అతిథులు,అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైవిరెడ్డి విజ్ఞానకేంద్రం ప్రారంభం

కోదాడ, జనవరి 11 (నిజం చెపుతాం) కోదాడ నియోజకవర్గం మునగాల మండలం ముకుందాపురం గ్రామంలో పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైవిరెడ్డి విజ్ఞానకేంద్రాన్ని (గ్రంథాలయం) ముఖ్య అతిథి సూర్యా పేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు శనివారం ప్రారంభించారు. అనంతరం వై వి రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పందిరి ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు అధ్యక్షత వహించారు. వంగవీటి రామారావు మాట్లాడుతూ పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు అభినందనీయం అని పందిరి ఫౌండేషన్ చైర్మన్ నాగిరెడ్డి ని కొనియాడారు. గ్రంథాలయం ను విద్యార్థులు ఉపయోగించుకొని, ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణులు



కావాలని, అదేవిధంగా ఉద్యోగాలు సాధించుకోవచ్చని అన్నారు. ప్రభుత్వం నుంచి తన వంతుగా సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణ రెడ్డి,మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి,కోదాడ మువిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వర రావు,పందిరి ఫౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి,సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు,ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి చిన్ని,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటేశ్వర రావు,సీనియర్ జర్నలిస్టు హరి కిషన్,గ్రామ పెద్దలు సత్య నారాయణ రెడ్డి,ఇంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ప్రభాకర్ రెడ్డి,రామకృష్ణ, నాగేశ్వర రావు,శ్రీ పాల్ రెడ్డి,అప్పిరెడ్డి పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం సాధించిన10 మంది అభ్యర్థులను పందిరి ఫౌండేషన్ తరపున ముఖ్య అతిథులు శాలువాతో సన్మానించి బొకే మరియు మెమెంటో అందజేశారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా జర భద్రం...

శేరిలింగంపల్లి, జనవరీ 11 ( నిజం చెపుతాం ) : - సైబరాబాద్ సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ పోలీసులు తెలిపారు సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారుసంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిది .సైబరాబాద్ కమీషనరేట్లో పోలీసులు సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు ప్రజలు తమ కాలనీలు ఇళ్లు పరిసరాలు షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో కారులలో పెట్టడం చేయరాదుద్విచక్రవాహనాలు కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి రోడ్లపై నిలుపరాదు బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతోపాటే తీసుకెళ్లాలి ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఈక్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలి



పోలీస్ కమీషనర్ కార్యాలయం సైబరాబాద్.

# ముందుగా ప్రజలందరికి భోగి , సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు

## -మారబోయిన రవి యాదవ్

శేరిలింగంపల్లి, జనవరీ 11 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి, నియోజకవర్గం మసీద్ బండ సీనియర్ నాయకుడు మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ముందుగా ప్రజలందరికీ భోగి,సంక్రాంతి మరియు కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి కి అందరు వారి వాలా ఊరులోకి వెళతారు ఇదే సరైన సమయం అని దొంగలు వాలా చేతి వాటం చూపడం మొదలు చేస్తారు. కాబట్టి కొద్దిగా జాగ్రత్తగా ఇండ్లకి తాళాలు వేసుకోండి చూటుపక్కన వాళ్లని చూసుకోమని చెప్పండి. ముఖ్యంగా గాలిపటం కు వాడుతున్న చైనా మాంజ దారలు రోడ్డు పై వెళ్లే వ్యక్తులకు కానీ పిల్లల కు గాని తగిలితే ఇగ అంతే



సంగతులు,చేతులు తెగడం మేడలు తెగడం వంటి ప్రాణ ప్రయాలు, ప్రాణాలు కోలిపోవడం జరుగుతుంది. కాబట్టి పిల్లల్ని జరగత్తగా చూసుకోవడం మన బాధ్యత. అని రవి యాదవ్ కొనియాడారు.

# కోదండ రామాలయంలో వైభవంగా కూడార్తై మహోత్సవం

## - 108 గంగాళాలతో ప్రసాద నివేదన

నేరేడుచర్ల, జనవరి 11( నిజం చెపుతాం న్యూస్) : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక తాసీల్దార్ కార్యాలయ సమీపంలోని శ్రీ కోదండ రామాయలంలో శనివారం కూడార్తై మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. 108 గంగాళాలలో పాయసం నింపి స్వామివారికి నివేదన చేశారు. ఆలయ పూజారులు ఉపేంద్ర శర్మ, వెంకటరమణ శర్మలు, శ్రీకోదండ రాముడితో పాటు ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీ గోదా రంగనాథ స్వాములు ఉత్సవ విగ్రహాలను ఆకర్షణీయంగా అలంకరించగా భక్తులు



తిలకించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మకర్తలు రాచకొండ రామచంద్రావు, కొణతం సత్యనారాయణ రెడ్డి భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పులిజాల వెంకటరమణరావు, రాచకొండ నాగమాదవరావు, మురారిశెట్టి రమేశ్, యడవల్లి వెంకటరెడ్డి, రాగిరెడ్డి గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ లోని పలు ప్రాంతాల్లో పర్యటించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ వి. గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, జనవరీ 11 ( నిజం చెపుతాం ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి ప్రాంతంలోని మంజీరా డైమండ్ హైట్స్,మంజీరా పర్పుల్ టౌన్,మంజీరా డైమండ్ టవర్స్ గేటెడ్ కమ్యూనిటీలను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం గేటెడ్ కమ్యూనిటీ వాసులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడి సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ



సందర్భంగా తమ కాలనీలో ఎన్నాళ్లుగానో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ సమస్య, సీసీ రోడ్లు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం, మంజీరా డైమండ్ టవర్స్ ఈ బ్లాక్ సైడ్ గేట్ మూసివేయడం వల్ల రహదారి నిర్మానుష ప్రాంతంగా మారిందని, కొందరు ఆకతాయిలు మద్యం సేవనానికి ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రెన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, మరియు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వారికి వినతి పత్రం అందజేశారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. సీసీ రోడ్లు ప్రతిపాదనలు సిద్ధం కాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు. స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణం, మరియు పార్క్ అభివృద్ధి పనుల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతిపాదనల ప్రకారం అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయించి ప్రజల కష్టాలను తొలగిస్తామని, కాలనీల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ టవర్స్ ప్రెసిడెంట్ ప్రసాద్ ,సెక్రెటరీ శ్యామ్ ప్రదన్, గేటెడ్ కమ్యూనిటీ వాసులు అతుల్, అంకుర్, నటేశాన్, గోవింద రాజు,సంతోష్, రజో,అన్నుమన్, సోమేష్, సీనియర్ నాయకులు సురేష్,రాజు,స్థానిక నేతలు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 163 వ జయంతి పురస్కరించుకుని ఘనంగా నేషనల్ యూత్ డే వేడుకలు





శేరిలింగంపల్లి,జనవరీ 11 ( నిజం చెపుతాం ) : – ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు....బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్. స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా టీమ్ ఇన్ఫినిటీ ఆధ్వర్యంలో కొండాపూర్ నారాయణ కాలేజీలో నిర్వహించిన జాతీయ యూత్ డే వేడుకల్లో ఫోరం ఫర్ ఐటీ అధ్యక్షులు వినోద్ , ఆర్.ఎస్.ఎస్ విషయ సంపర్క్ ప్రచారక్ పాండే జి మరియు బి.జే. వై.ఎమ్ స్టేట్ స్పోక్స్ పర్సన్ అమర్ యాదవ్ , నారాయణ కాలేజీ ఏజిఎం ,అధ్యాపకులతో కలిసి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులందరికి నేషనల్ యూత్ డే శు భాకాంక్షలు తెలిపారు, మన దేశానికి యువత అమూల్యమైన సంపద, దేశ అభివృద్ధి లో కీలక పాత్ర యువతదే అని అన్నారు,అతి చిన్న వయస్సులో 1893 లో స్వామి వివేకానంద పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రిలీజియన్స్ లో ప్రసంగించి మన దేశ సంస్కృతిని తత్వాన్ని ప్రవేశ పెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, ఆయన మన ఉపదేశించిన వాఖ్యాలు కెరటం నాకు ఆదర్శం .. లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు, ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, ఉక్కు సంకల్పం కలిగిన యువత, మందలో ఉండకు ..వందలో ఉండటానికి ప్రయత్నించు..ఇలాంటి గొప్ప సూక్తులు ఇప్పటికీ స్ఫూర్తి ని అందిస్తూనే ఉన్నాయన్నారు, మనమందరం ఆ యువ వయస్సు నుండి వచ్చిన వాళ్ళమే ప్రతి అడుగు ప్రణాళికాబద్ధంగా తెలివిగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ వయస్సులో మనం ప్రశ్నించే గుణం అమర్చుకోవాలని, దేశ సామాజిక సంస్కరణలు మరియు దేశ అభివృద్ధి యువత చేతుల్లో ఉందన్నారు, దేశంలోని యువత లేకుండా మనం మార్పులు, పురోగతి సాధించలేమని ,ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువతరం భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు, ఒక గోల్ ను ఎంచుకుని ఏకాగ్రతతో దానిని సాధించేవరకు ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు,ఈ కార్ర్యమంలో బిజెవైఎం నాయకులు జై దేవ్, కృష్ణ, ధరణి, రవి,అభిషేక్ ,నాని, అఖిల్ , కాలేజీ విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు

## వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



జూబ్లీహిల్స్ జనవరి11(నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ బీసీల ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేసిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర రాజు ముద్దుల కుమారుడు వడ్డెర ఓబన్న తెలంగాణ రాష్ట్ర వడ్డెర ఐక్య వేదిక ఆధ్వర్యంలో పిజార్ టెంపుల్ ఎస్పీఆర్ హిల్స్ రహమత్ నగర్లో వేడుకలు నిర్వహించారు రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వడ్డెర ఓబన్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేట జైపాల్ పాల్గొన్నారు ఈ వేడుకలకు డివిజన్ నాయకులు వడ్డెర బస్తీ కాలనీ వాసులు హాజరై వడ్డెర ఓబన్న వారసత్వాన్ని గౌరవిస్తూ సంఘం ఐక్యతను చాటుకున్నారు.

## రవీంద్రభారతిలో జరిగిన వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు



జూబ్లీహిల్స్ జనవరి11(నిజం చెపుతాం న్యూస్) జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతిని పురస్కరించుకుని రవీంద్ర భారతిలో ఘనంగా వేడుకలు నిర్వహించింది ఈ కార్యక్రమంలో పిసిసి చీఫ్ విప్ మహేష్ కుమార్ గౌడ్ మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంత రావు బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి వంటి ప్రముఖులు పాల్గొన్నారు ఈ వేడుకలో దేశ స్వాతంత్ర్య పోరాటానికి వడ్డెర ఓబన్న చేసిన కృషిని సామాజిక సంక్షేమాన్ని ప్రోత్సహించడానికి ఆయన చేసిన కృషిని హైలైట్ చేశారు దేశం పట్ల ఓబన్నకు ఉన్న అంకితభావం అణగారిన వర్గాలను ఉద్ధరించడంలో ఆయన నిబద్ధతను హాజరైన వారు ప్రశంసించారు.

## ఇర్విన్ లో మోటర్ సైకిల్ దగ్ధం



మాడ్గుల జనవరి 11 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో శనివారం తెల్లవారు జామున మోటార్ సైకిల్ దగ్ధం అయిన సంఘటన చోటు చేసుకుంది. సిఐ జగదీష్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బూడిది గోవిందు ఇంటి ముందు ఉన్న ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ నెంబర్ టీఎస్ 07 ఎఫ్ పి 0462 గల వాహనని గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేశారని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి ఎస్ఐ నాగరాజు చేరుకొని పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం మరియు టీబీ అలర్ట్ ఇండియా వారి సంయుక్తంగా





షాద్ నగర నిజం చెపుతాం జనవరి 11 రంగారెడ్డి జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం మరియు టీబీ అలర్ట్ ఇండియా వారి సంయుక్తంగా రంగారెడ్డి జిల్లా మేక గూడా పారిశ్రామిక వాడ నందు ఏరోలైట్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేసే ఉద్యోగులకు కంపెనీలో కాంట్రాక్ట్ వర్కర్స్ కు ప్రతి విభాగంలో పనిచేసే వారికీచాతి ఎక్స్ రే పరీక్షలు ఐ యాం ఫర్ టీబీ ప్రాజెక్ట్ ప్రతినిధులతో నిర్వహించడం జరిగింది టీబీ కార్యక్రమం నిర్వహించడం టీబీ పట్ల పూర్తి అవగాహన కల్పించడం ఒకటికి రెండుసార్లు టీబీ అవేర్నెస్ కార్యక్రమం జరుపుతామని టీబీ పట్ల పూర్తి అవగాహన కల్పిస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మేక కూడా గ్రామానికి చెందిన ఆశా వర్కర్స్ మరియు ఎన్టిఈపి స్టాప్ షఫీ రవికుమార్ మరియు టీబీ అలర్ట్ ఇండియా ప్రతినిధులుగా రంగారెడ్డి జిల్లా ఫీల్డ్ ఆఫీసర్ సింగిరెడ్డి వినోద్ తదితరులు పాల్గొన్నారు

## బాల రామునికి ప్రత్యేక పూజలు...



గండిపేట్, జనవరి 11 (నిజం చెపుతాం): అయోధ్య లో శ్రీ బాల రామ ప్రాణ ప్రతిష్టకు పురస్కరించుకొని మొదటి సంవత్సర ఉత్సవం సందర్భంగా పలు ప్రాంతాల్లో రామాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఉదయం లంగర్ హౌస్ సంఘం రామాలయంలో భాజపా నాయకులు ఇంద్రసేనారెడ్డి, పూర్ణచంద్రరావు, పాండు, సుధీర్ లు పూజలు నిర్వహించారు. విజయనగర్ కాలనీ లో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవర వంశీ పాల్గొన్నారు. ముందుగా శ్రీ బాల రాముడు చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో రాహుల్ చంద్ర, రజిని తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ మహోత్సవ కు ముస్తాబవుతున్న శ్రీ కోవెల రంగనాయక స్వామి దేవాలయం...




**- ఆలయ చరిత్ర ఘనం...**
**- ఆలయ నీటి కొలనులో స్నానాలు చేస్తే రోగాలు మాయం...**
**- 13న శ్రీ గోదారంగనాథం స్వామి కళ్యాణ మహోత్సవం...**

గండిపేట్, జనవరి 11 (నిజం చెపుతాం): సంక్రాంతి పండుగ మహోత్సవంకు నగరంలోని కోవెల శ్రీ రంగనాయక స్వామి దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబ్ చేస్తున్నారు. తిరుపల్లిగడ్డ, సాలార్జంగ్ కాలనీ, నానల్ నగర్ దేవాలయంలో మూడు రోజులపాటు మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో వసంత తోపాటు ఆలయ ప్రతినిధులు నర్సింగరావు, జనార్ధన్, శ్రీకాంత్ లు తెలిపారు. ఈనెల 13న అంగరంగ వైభవంగా దేవాలయంలో మొట్టమొదటిసారిగా శ్రీ గోదా రంగనాథం స్వామి కళ్యాణ వైభోగం నిర్వహిస్తున్నట్లు, భారీ ఎత్తున భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకోవాలని భక్తులను కోరారు. ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యవచనం, మండపారాధన, శ్రీ రంగనాథ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, అష్టోత్తర పూజ, నీరాజనం మంత్రపుష్పం, స్వామివారి సుదర్శన హోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం మహిళలకు రంగోలి పోటీలు, క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈనెల 14న హోమములు, 15వ తేదీన పూర్ణాహుతి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రంగోలి పోటీలో విజేతలకు బహుమతుల అందజేస్తారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

**ఆలయ చరిత్ర ఘనం...**

ఎంతో ప్రాచీన కాలం నుండి తిరుపల్లి గడ్డపై మహర్షులు, సప్త ఋషులు లోక కళ్యాణం కోసం ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ యాగాలు చేశారు. సప్త ఋషులు యాగంలో ప్రసన్నుడైన శ్రీ రంగనాయక స్వామి వైశాఖ శుద్ధ చతుర్దశి నాడు స్వాతి నక్షత్రంలో సాయంకాలం సంధ్య సమయంలో ఈ తిరుపల్లి గడ్డపై జ్యోతి రూపంలో దర్శనమిచ్చారు. ఆ జ్యోతి కనిపించిన ప్రదేశంలో శ్రీ రంగనాయక స్వామిని ప్రతిష్ఠించారని ఇక్కడ ప్రజలు నానుడి. ఆలయ ఎదుట సుమారు 9 అడుగుల రాతి ధ్వజస్తంభం భక్తులందరికీ కనువిందు చేస్తుంది. ఇక్కడున్న సంతాన వృక్షానికి ముడుపులు కట్టుకుంటే సంతాన ప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. పుణ్య ప్రదేశమైన సప్త కోనేరుల గురించి ఈ ఆలయానికి దక్షిణ భాగములో సప్త ఋషులు నిర్మించిన రెండు హోమగుండాలు ఆ తరువాత కాలక్రమంలో రెండు కోనేరులుగా మారాయి. సప్త ఋషులు యాగానికి నిదర్శనంగా సప్త కోనేరులు నేటికీ ఈ తిరుపల్లి గడ్డపై ఉన్నాయి అనడానికి నిలువెత్తు నిదర్శనం. ఈ ఆలయానికి వచ్చే భక్తులు ఎంతో నమ్మకంతో పవిత్రమైన కోనేరు గుండంలో స్నానాలు చేసి రోగ నివారణ పొందుతున్నారు. మందులతో నయం కానీ వ్యాధులు సైతం, నమ్మకమని మందుతో నయమవుతాయని పలు సందర్భాలలో రుజువైందని ఇక్కడి భక్తులు నమ్మకం. ఈ కోనేరులో స్నానాలు చేసి, గుడి చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేసి పూజలు చేస్తే కష్టాలు పోయి కోర్కెలు నెరవేరుతాయి. గృహ బాధలు, గజ్జి తామర అనేకమైన చర్మవ్యాధులు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. పూర్వము ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజున సుదూర ప్రాంతాల నుంచి ఎడ్లబండ్లపై ఇక్కడికి వచ్చి ఉత్సవాలు జరుపుకునేవారు. మూడు రోజులు ఎంతో వైభవంగా పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు, రంగోలి పోటీలు అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. 2023లో దేవాదాయ శాఖ అనుమతితో దేవాలయ ప్రాంగణంలో నూతన నిర్మాణాలు జరిగినవి. శ్రీ రంగనాథ స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి, 2024 లో శ్రీ శివలింగ ప్రతిష్టములు జరిగినవి. పెద్ద సంఖ్యలో ఉత్సవ పూజలలో పాల్గొనాలని వారు భక్తులను కోరారు.

## తెలుగు ప్రజల గుండెల్లో వెలుగులు నింపిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమ మహోత్సవము

**- 15వ తారీకు ఉదయం 11 గంటలకు కాకర్ల గ్రామంలో అందరికీ ఇదే మా ఆహ్వానం!**

జనవరి 11( నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం 15వ తారీకు ఉదయం 11 గంటలకు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చేతులు మీదుగా చేయడం జరుగును ఈ కార్యక్రమానికి అతిరథ మహారథులందరూ విచ్చేయుచున్నారు కావున ఆ మహనీయుని గురించి రెండు మాటలు తెలుగు వెలుగు అవతార పురుషుడు నందమూరి తారక రామారావు ఎన్టీఆర్ అనగానే హృదయం స్పందించని తెలుగువాడు ఉండడు తెలుగు ప్రజల హృదయాల్లో అంతగా మమేకపోయిన పేరు ఇది తెలుగువారి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు ఒక మహోన్నత ఆశయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారు గల్లి నుండి ఢిల్లీ దాకా ఎందరో నాయకులను అందించిన పార్టీ తెలుగుదేశం వెండితెరని ఏ స్థాయిలో శాసించారో అదే స్థాయిలో రాజకీయాలలో కూడా రాణించిన మహనీయుడు ఎన్టీఆర్ రాముడు కృష్ణుడు శివుడు వంటి హిందూ దేవుళ్ళను వెండితెరపై సాక్షాత్కారం చేసి ప్రేక్షకుల గుండెల్లో కొలువైన అరుదైన నటుడు ఎన్టీఆర్ పౌరాణికాలలో రావణుడు దుర్యోధనుడు వంటి ప్రతినాయకుల పాత్రలను కూడా శక్తివంతంగా పోషించి, ఆ యా పాత్రలకు ఓ స్థాయిని కల్పించి,పుష్కలంగా ప్రేక్షకుల అభిమానాన్ని పొందిన నటసార్వభౌముడు ఎన్టీఆర్ మహోన్నత ఆశయాలు గల ఎన్టీఆర్ రాజీపడని ఉద్యోగానికి రాజీనామా చేసి తనకిష్టమైన సినిమా రంగాన్ని ఎంచుకుని 1949లో తొలిసారిగా ఓ చిన్న పాత్రలో వెండితెరపై కనిపించి అనతికాలంలోనే మహా నటవృక్షంగా ఎదిగి నటులలో రత్నం అనిపించుకుని మూడు దశాబ్దాల పాటు అగ్రహీరోగా అగ్రనటుడుగా రాణించి ప్రేక్షకుల చేత కీర్తింపబడ్డారు తనను ఇంతగా అభిమానించే తెలుగు ప్రజలకు మేలు చేయాలని కంకణం కట్టుకుని 1982లో రాజకీయ రంగం లో ప్రవేశించి,తెలుగు దేశం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి పీఠాన్ని కైవసం చేసుకుని తొలి కాంగ్రేసేతర ముఖ్యమంత్రిగా స్థానం అందుకుని రికార్డు సృష్టించిన ఘనత నందమూరి తారక రామారావు కి దక్కుతుంది వ్యక్తిత్వం అత్యున్నతం క్రమశిక్షణ సమయపాలన వంటివి ఈయన్ని చూసి మనం నేర్చుకోవాలి ఆత్మగౌరవం, పేదల సంరక్షణకి ఎక్కువ విలువ ఇస్తూ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలుగు భాషకి సముచిత గౌరవం లభించింది ముఖ్యమంత్రి అయ్యాక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలను ఆదుకున్నారు 1989 ఎన్నికల్లో ఓటమి పాలైనా తిరిగి 1994లో మంచి మెజారిటీ సాధించి మళ్ళీ ముఖ్యమంత్రి స్థానాన్ని అలంకరించారు ఎన్టీఆర్ ది ఎంతో కష్టపడే తత్వం అందుకే విజయాలు సునాయాసంగా లభించాయి హీరోగా నటుడిగా అన్నిరకాల పాత్రలను పోషించారు పౌరాణిక జానపద చిత్రాల్లో ఎన్టీఆర్ ది తిరుగులేని స్థానం మరే నటుడూ పోషించలేని విధంగా ఆ యా పాత్రల్లో ప్రకాశించారు సాంఘిక చిత్రాలలో కూడా అనేక ఉదాత్తమైన పాత్రలు పోషించారు చిరంజీవులు, రక్తసంబంధం,బడిపంతులు వంటి సినిమాల్లో ఎన్టీఆర్ నటనకి కళ్ళు చెమర్చని వారుండరు ప్రభంజనాలు రికార్డులు సృష్టించిన సినిమాలు ఎన్టీఆర్ కేరీర్ లో చాలా ఉన్నాయి తెలుగులో తొలి మాస్ హీరోగా ఎన్టీఆర్ అందుకున్న స్థానం అసాధారణం నటనలో రాజకీయాల్లో ఇంత పేరు కీర్తి ప్రతిష్టలు ఆర్జించినా ఎన్టీఆర్ జీవితంలో చివరిరోజులు సాఫీగా సాగలేదు1923 మే లో జన్మించిన నందమూరి తారక రామారావు1996లో అంటే జనవరి18న తుదిశ్వాస విడిచారు తరతరాలకు చెరగని కీర్తి సంపన్నుడు ఎన్టీఆర్ అదే బాటలో ఎన్టీఆర్ను అభిమానించే నాయకులు లక్షలాదిమంది తెలుగు రాష్ట్రాల్లో ఉన్నారు అందులో భాగంగా జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో చల్లగుండ్ల వెంకటేశ్వర్లు ఈయన ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీకి వీరాభిమాని అప్పుడు గ్రామాలలో కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువ ఉంది వేరే పార్టీ వారు రాజకీయం చేయడం కష్టంగా ఉన్న రోజులు కమ్యూనిస్టులు రోజుకు మూడు గొడవలు ఆరు దండగలు వేసే రోజులవి అయినా సరే తన అభిమానాన్ని వదులుకోలేక ఎన్నో గొడవలు అవమానాలు తట్టుకొని తెలుగుదేశం పార్టీలో చేరి తన సహచర గణాన్ని పార్టీలో చేర్పించి తన మార్కులు నిరూపించారు తను ఒక విశిష్ట నాయకుడిగా ఎదిగారు చావా వెంకటేశ్వర్లు ఈయన కూడా ఎన్టీఆర్ అన్న తెలుగుదేశం పార్టీ అన్న ఎంతో అభిమానం అదే అభిమానంతో అప్పటినుండి ఇప్పటివరకు పార్టీలోనే కొనసాగుతూ తన అభిమానాన్ని కొనసాగిస్తున్నారు



తెలుగుదేశం పార్టీ మనుగడ కోసం ఎంత ఖర్చు వచ్చిన వెనకాడకుండా పార్టీని బలోపేతం చేయటం కోసం కష్టపడే తత్వం కలిగిన నాయకుడు రాసబంటి కృష్ణారావు తెలుగుదేశం పార్టీ వీరాభిమాని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే తత్వమున్న వ్యక్తి ఇతని భార్య తెలుగుదేశం పార్టీ తరుపున గత పంచాయతీ ఎన్నికలలో వార్డు మెంబర్ గా గెలిచారు అంటే తెలుగుదేశం పార్టీ మీద వీరికున్న అభిమానం చెప్పనక్కర్లేదు మిరియాల రమేష్ విద్యార్థి దశ నుండి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ అభిమానిగా కొనసాగినారు పై వారి సందేశం ఏమంటే గత తెలుగుదేశం పార్టీలో మీరు పొందిన సేవలకు నిజాయితీగా పార్టీకి గౌరవం ఇవ్వండి పార్టీ కార్యక్రమాలు మరియు ప్రజలకు మరింత సేవ చేయుటకు ప్రోత్సాహాన్ని అందించండి ఈ కార్యక్రమానికి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం చెరుకూరి చలపతిరావు పదం నరసింహులు ఆర్ఎం రామయ్య లేళ్ల వెంకటరెడ్డి ఎల్లంకి సత్యనారాయణ ఎల్లంకి కృష్ణయ్య ఎన్టీఆర్ అభిమానులు పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొనాలని కార్యక్రమ అనంతరం అన్న ప్రసాద వితరణ(అన్నదానం) కార్యక్రమం ఉన్నది అని తెలియజేస్తున్నారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో అంబారాణి అంటిన సంక్రాంతి సంబరాలు



భద్రాచలం జనవరి 11 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పట్టణంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాని అంటాయి. సంక్రాంతి యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యత విద్యార్థిని విద్యార్థులకు తెలిసే విధంగా భోగిమంటలు వేసి రంగవల్లి పోటీలు నిర్వహించి చిన్నారులకు భోగి పండ్లు పోసి గాలి పతంగిలు ఎగిరేసి ఉత్సాహ వాతావరణంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన ఘడియలను మకర సంక్రాంతిగా పిలుస్తారని ఇటువంటి మకర సంక్రాంతి దేశానికి వెన్నుముక్కుగా నిలిచే రైతుల పండగగా గౌరవించాలని కోరారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అనేక ప్రాంతాలలో ఈ సంక్రాంతి సందర్భంగా అనేక రకాల క్రీడాలు నిర్వహించి మన సంస్కృతి సంప్రదాయాలను నేటితరం యువతకు తెలిసే విధంగా కృషి చేస్తారని గుర్తు చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో మన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన ప్రతి వేడుక విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అనంతరం నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలలో విద్యార్థిని విద్యార్థులు ఆడి పాడి ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య ఉపాధ్యాయ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీలను ధీరులుగా.. తీర్చిదిద్దడమే లక్ష్యం..

**- సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలి..**

**- స్వాతంత్ర్య పోరాటంలోనూ వారిదే కీలకపాత్ర...**

**- వనవాసీ వార్షికోత్సవ సభలో.. ప్రవచన కర్తరాకా**

చర్ల, జనవరి 11 ( నిజం న్యూస్ ) : ఆదివాసీలను ధీరులుగా తీర్చిదిద్దాలన్నదే వనవాసీ కళ్యాణ పరిషత్ లక్ష్యమని ప్రముఖ ప్రవచన కర్త, సీనియర్ జర్నలిస్ట్, రాకాలోకం అదినేత రాకా సుధాకర్ అన్నారు. శనివారం చర్ల లోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయం 12 వ వార్షికోత్సవ కార్యక్రమం కు సర్వజన వక్తగా హాజరయి ప్రసంగించారు. నక్షత్రాన్ని చూసి ఎప్పుడు వర్షిస్తుందో, నుదుటిని చూసి ఎదుటి వారి భవిష్యత్ చెప్పడం, ఏ ఆకు పసర మందు వాడితే జబ్బు నయవుతుందో వంటి వైద్యం, జ్ఞానం ఆదివాసీల సొంతమని అన్నారు. వారి దగ్గర ఉన్న జ్ఞానం మనమంతా ఆచరించాలని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం లోనూ ఆదివాసీ నాయకులు కీలక పాత్రపోషించి అశువులు బాసిన విషయాన్ని గుర్తుచేసారు. కాని కొన్ని స్వార్ద శక్తులు వారిని విభజించి పాలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఇటువంటి కుట్రలను చేదించే పనిలో వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రయత్నిస్తోందని తెలిపారు. ఆదివాసీలను ఉన్నతులుగా తీర్చిదిద్దే యత్నంలో ప్రతి ఒక్కరూ కలసి రావాలని పిలుపు నిచ్చారు. దేశాన్ని, పది కోట్ల వనవాసీల శక్తి సామర్ధ్యాలను పెంపొంపచేయాలని కోరారు. వనవాసీ కళ్యాణ పరిషత్ దక్షణ క్షేత్ర సంఘటనా కార్యదర్శి తాడేపల్లి శివరామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఆదివాసీల అభ్యున్నతి కొరకు 1952 సంవత్సరంలో వనవాసీ కళ్యాణ పరిషత్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 246 ఆవాసాలను ఏర్పాటు చేసి గిరిజనుల





అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, ఇందులో 38 మంది బాలికల ఆవాసాలు ఉన్నట్లు తెలిపారు. ఈ విద్యాలయాలలో 9 వేల మందికి పైగా మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్దులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యారులంతా క్రమశిక్షణ, దేశభక్తిలో ముందుంటారని వెల్లడించారు... సిఐ రాజువర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కులమతాలను అతీతంగా వ్యవహరించి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. చదువుతోనే అబివృద్ది చెందితారని, ప్రతి ఒక్కరూ విద్యనభ్యసించాలన్నారు. మారుమూల గ్రామాలు నేటికీ అభివృద్ధి జరగలేదని, జర్నలిస్ట్ లు, గ్రామ పెద్దలు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధి లో కీలకభూమిక పోషించాలన్నారు. వనవాసీ విద్యార్దుల క్రమ శిక్షణ తనను ఎంతో ఆకట్టుకున్నదని, కార్పోరేట్ పాఠశాలలో సైతం ఇటువంటి క్రమ శిక్షణ ఉండదని పేర్కొన్నారు. విలువలతో కూడిన విద్య దేశానికి ఎంతో ఉపయోగకరమని, ఇటువంటి విద్య వనవాసీ విద్యాలయంలో నేర్పటం అబినందనీయమన్నారు. విద్య ఎక్కడయినా దొరుకుతుందని కాని సంస్కారంతో కూడిన విద్య అందించడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంకు విశిష్ట అతిదిగా హాజరయిన గుంటూరు తులసీ సీడ్స్ జనరల్ మేనేజర్, వనవాసీ కళ్యాణ పరిషత్ కు 30 లక్షల విలువ చేసే స్దలం అందచేసిన జవ్వాది కోదండ రాంబాబు మాట్లాడుతూ ఇక్కడి విద్యార్దుల క్రమ శిక్షణ తనను ఎంతో ఆకట్టుకున్నదని అందుకే తనకు తోచిన సహాయం అందచేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. బాలికలకు కూడా విద్య ఎంతో అవసరమని వారికి కూడా విద్య అందించే దిశగా సంస్దల ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్దులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందచేసారు. కార్యక్రమంలో ఎస్ ఐ నర్సిరెడ్డి, ట్రైనీ ఎస్ ఐ విజయసింహారెడ్డి, వనవాసీ ప్రాంత సహ సంఘటనా మంత్రి షహమీర్ శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత నిలయాల సహ నిలయ ప్రముఖ్ ఆకారపు లక్ష్మణ్, ఏఎస్పి రాష్ట్ర మహిళా అద్యక్షురాలు కుంజా రమాదేవి, పూజారికాంకేర్ సర్పంచ్ మజ్జి శోభన, డాక్టర్ పాల్వంచ జగన్, అమ్మిన శ్రీనివాసరాజు, గొంది శోభన్, తాటి పాపారావు, పెద్దాడ ఆశాలత, మల్లాది సుబ్రహ్మణ్యం, కోరం సూర్యనారాయణ, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్, గొంది ప్రసన్న, స్వరూప రాణి, రమాదేవి, శ్రీదేవి పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి సౌజన్యంతో ముగ్గుల పోటీలు



**- ఖమ్మం రూరల్ మండలంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి మాధురి**

**- పిండిప్రోల్ లో 100 మందికి పైగా మహిళలు హాజరు.**



పాలేరు జనవరి 11 నిజం చెబుతాం న్యూస్,,, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి ·శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం ఖమ్మం రూరల్ మండలం లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలం నుంచి 500 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పండుగకి రెండు రోజుల ముందే ఆయా మండలాల్లో పండుగ కోలాహలం కనిపించింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన కి ఖమ్మం రూరల్ మండలంలో మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి, హాజరై బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకీ పార్టిసిపేషన్ బహుమతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు ఖమ్మం రూరల్ మండలం కు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన సురేష్ నాయక్

# భద్రాద్రి పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలు లేవు

**- ఆర్భాటంతో ఇచ్చారు తప్ప ఉండే అవకాశం లేదు**

**- దాదాపు నెలరోజులు కావస్తున్న కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలం...**

**- ఎటువంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా అంత హడావిడిగా ఎందుకు ఇచ్చినట్టు...**

భద్రాచలం జనవరి 11 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో ప్రభుత్వం అధికారులు హడావిడిగా వరద



బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు, క్యాన్సర్ బాధితులకు, వితంతువులకు, కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు మూడు రంగుల జెండా కలర్ వేసి ఈ ప్రభుత్వం ఇచ్చినట్టు ఆర్భాటం తప్ప ఎటువంటి కనీస సౌకర్యాలు లేవని ప్రజలు నివాసం ఉండడానికి వీలుగా లేవని. కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు ఏ విధంగా ఉండాలని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో. కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు విమర్శించారు. ఎటువంటి సౌకర్యాలు కల్పించుకుంటూ అంత హడావుడిగా ఇల్లు ఎందుకు ఇచ్చినట్లు అని ప్రశ్నించారు..కనీసం విద్యుత్తు త్రాగునీరు సౌకర్యాలు లేకుండా ప్రజలు ఏ విధంగా నివాసం ఉంటారో ప్రభుత్వం చెప్పాలని అన్నారు.ఇప్పటికైనా డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పక్షాన ప్రభుత్వానికి ఏమైనా ప్రేమ ఉంటే సంక్రాంతి పండుగ లోపు కనీస సౌకర్యాలు కల్పించాలని. డబల్ బెడ్ రూమ్ ల్లువచ్చిందనిఆనందపడాలోఉండడానికి వీలు లేదు అని బాధపడాలో అర్ధం కాని స్థితిలో లబ్ధిదారులు ఉన్నారని అన్నారు.. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయపోతే లబ్ధిదారుల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందని అన్నారు.

# పది మండలాల స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన నందిని విక్రమార్క మల్లు





బోనకల్, జనవరి 11. నిజం చెపుతాం:బోనకల్ మండలం ఆలపాడు గ్రామంలో శనివారం రోజున పది మండలాల స్థాయి క్రికెట్ పోటీలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు క్రికెట్ బ్యాట్ పట్టుకొని అలరించారు వారితో పాటు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి. పిసిసి నెంబర్ పైడిపల్లి కిషోర్. కుమార్ బోనకల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు. కాంగ్రెస్ మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు. యువజన కాంగ్రెస్ నాయకులు నవీన్ రెడ్డి. జిల్లా యువజన నాయకులు సాయి .బోనకల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనప్రియ కుమార్. వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు, క్రీడాకారు, పాల్గొన్నారు

# స్కూల్ సెలవుల సమయంలో పిల్లలపై ఓ కన్నేసి ఉంచండి

**- ప్రమాదలను నిరరించండి.**

**- తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్**

**- ప్రాణం పోతే తిరిగి రాదు, ప్రమాదాలు జరగకుండా చూసుకోవటమే మీ వంతు**

తిరుమలాయపాలెం జనవరి 11 నిజం చెప్పుతం న్యూస్,,తిరుమలాయపాలెం మండలం పలు గ్రామాలలో పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ సూచించారు.పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని అయన అన్నారు.పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించొద్దని , ఈత నేర్పించాల్సిన అవసరమైతే తామే స్వయంగా వారికి తోడుగా వెళ్లలని అన్నారు.మైనర్ లను బైక్ నడపమని చెప్పొద్దు. పిల్లలకు బైక్ తాళాలు కనిపించకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి.మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు వారికి ఇవ్వొద్దు. ఇవ్వాల్సిన అవసరం అయితే మీ కనుచూపు మేరలోనే ఉండే విధంగా ఏర్పాటు చేయాలి.ప్రత్యేక గదిలో ఒంటరిగా ఉండడం వల్ల అనర్థాలకు దారి తీస్తుంది.స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకండి.ఇంట్లో పెద్దలతో పిల్లలు ఎక్కువ సమయం గడిపేలా చూడాలి.వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించాలి.కాలిగా ఉంచకుండా పిల్లలకు ఆసక్తి గల ఆంశాలపై డ్యాన్సు, సంగీతం అవసరమైన శిక్షణ ఇప్పించాలితల్లిదండ్రులు తమ పిల్లలని రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలి

# క్రికెట్ కిట్టు వాలీబాల్ లను వితరణగా ఇచ్చిన కొరసా రమేష్ ఉసికల వెంకటేశ్వర్లు



జనవరి 11(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం అనంతరం గ్రామ స్టూడెంట్స్ యూత్ పిల్లలకు క్రికెట్ కిట్టు ను వాలీబాల్ వితరణగా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఉసికెల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆటల వల్ల ఆరోగ్యం ఆనందం దేహదారుఢ్యం మెరుగుపడుతుందని పిల్లలంతా ఆటలతో తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని వీటిని అందించడం జరిగింది అని అన్నారు గ్రామ యూత్ కి క్రికెట్ కిట్టు లు మరియు వాలీబాల్ లు వితరణగా అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్సా రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మలకం వీరభద్రం బండారు పుల్లారావు బండారు గోపాలకృష్ణ బండారు నరేష్ కళ్లెం కృష్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సహాయం అందించే... మనసుండాలి

**ఆదివాసి కుటుంబాలకు సహాయం.. హైకోర్టు న్యాయవాది సి వి.సతీష్ కుమార్**

చర్ల జనవరి 11 (నిజం న్యూస్ ) సంపాదన ఎంత ఉన్నా సహాయం చేసే మనసు ఉండాలి మరో మారు నిరూపించుకున్నారు చింతల చెర్వు. వెంకటాద్రి సివికె రావు మెమోరియల్ ట్రస్ట్ భాధ్యులు సివి సతీష్ కుమార్ హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో అటవీ ప్రాంత ఆదివాసి గ్రామం తిమ్మిరి గూడెంలో సుమారు 70 కుటుంబాలకు 20వేల రూపాయల విలువ గల నిత్యావసర వస్తువులు రగ్గులు .పిల్లలకు మిఠాయిలు పం చేసారు సందర్భంగా కొవ్వూరి



వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్యలు అయినా ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ సీనియర్ నాయకులు తడికలు. లాలయ్య చీమలమర్రి. మురళీ కృష్ణ సాయిచరణ్ పాత్రికేయ బృందం పాల్గొన్నారు

# పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన కుటుంబాలను పరామర్శించిన కందాళ

**- పదవి ఉంటేనే సాయం చేస్తా అనే టైపు కాదు నేను,**

**- పాలేరు నియోజకవర్గం లో పేద ప్రజల మదిలో ఉంటా**




పాలేరు జనవరి 11 నిజం చ ె బ ు త ా ం న్యూస్,,నేలకొండపల్లి మండలం చెరువుమాదారం గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, నేలకొండపల్లి మండల కేంద్రంలోని మంద వెంకమ్మ, సోడేపొంగు భారతమ్మ,ముజ్జుగూడెం గ్రామంలో దండా చిన్న లక్ష్మయ్య, దండా లక్ష్మయ్య చిత్ర పట్టాలకు పూలువేసి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిన తెలియజేసిన వారికి మనోధైర్యం కల్పించారు

## రాష్ట్రంలో కూనారిల్లుతున్న తెలంగాణ పాడి రైతులు, బిజెపి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి11( నిజం చె బు తా ం )వే ం డ్చ ల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం అంకుశాపూర్ లోని విజయ పాల సేకరణ కేంద్రాన్ని సందర్శించి పాడి రైతులు సెంటర్ నిర్వాహకుల ఇబ్బందులను జిల్లా పాడి పరిశ్రమ అధికారి దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా తెలుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో రైతాంగాన్ని నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు రైతుల రుణమాఫీ రైతులకు పంట సహాయము ఎగవేసినారు..మరొకవైపు రైతులు మరొక ప్రత్యామ్నాయమైన వ్యవసాయ అనుబంధ ఉపాధి అవకాశాలు పాడి పరిశ్రమ ద్వారా పాల ఉత్పత్తి...ఆ రంగాన్ని కూడా వెన్ను విరుస్తూ సేకరించిన పాలకు ఆరేడు విడతల డబ్బులు చెల్లించకుండా పాడి రైతులను మనోవేదనకు గురి చేస్తున్నారు.అధికారంలోకి రావడానికి పాల సేకరణకు అదనంగా ?5 ఇస్తామన్న ప్రభుత్వము నేడు అసలు ?41 లను కూడా ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకే పాల సేకరణ జరుగుతుంది అని తిరోగమన ఆలోచన చేస్తుండడం దుర్మార్గం.ఎద్దేడిచిన రాజ్యం రైతేడిచిన రాజ్యం బాగుపడదు అన్న విషయం ఈ ప్రభుత్వం రైతుల ఉసురు తగిలి కుప్పకూలడం కాయం.రైతులకు సత్వర బకాయిలు చెల్లించకపోతే పోరాట పంథాను ఎంచుకోవాల్సిన పరిస్థితి వస్తుంది అని హెచ్చరించారు.

## క్యాలెండర్ అవిష్కరణ ప్రోగ్రామ్ లో పాల్గొన్న రామంతపూర్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 (నిజం చెబుతాం)(ఒల్డ్) పాత రామాంతపూర్ మాల సేవా సంఘం వారు ఎర్పాటు చేసిన క్యాలెండర్ అవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు పాల్గొని క్యాలెండర్ అవిష్కరణ చేసారు,ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం సాయి, సంఘం పెద్దలు బండారి నరసింహ,మోయడి సత్తయ్య ,వల్ల సత్యనారాయణ,బండారి ఆగమయ్య వల్ల జంగయ్య ,మాల సేవ సంఘం అధ్యక్షులు వల్ల బాబురావు, కోశాధికారి బండారి అనిల్ , వైస్ ప్రెసిడెంట్ బండారి శివ ఆర్గనైజింగ్ సెక్రటరీ బుర్ర శ్రీనివాస్,తదితరులు పాల్గోన్నారు,



## స్వామి వివేకానంద జయంతికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఆహ్వానించిన యూత్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 (నిజం చెబుతాం)ఆదివారం ఉదయం 9 గంటలకు స్వామి వివేకానంద 162 వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొంటారు ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు అఖిల పక్ష నాయకులు గ్రామ పెద్దలు కుల సంఘ నాయకులు యువజన సంఘాల నాయకులు అందరూ పాల్గొనవలసిందిస్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు

## సంజీవని ఆంజనేయ స్వామి 19వ వార్షికోత్సవ పూజలలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 (నిజం చెబుతాం)ఉప్పల్ గణేష్ నగర్ లోని శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయం19వ వార్షికోత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం 19వ సుదర్శన యాగం ఘనంగా నిర్వహించారు. సుదర్శన యాగంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన ఆంధ్ర నాట్య ప్రదర్శన





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ పేరిణి శ్రీనివాస్ శిష్య బృందం చే ఆంధ్రనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అలరిప్పు, వినాయక కౌతం, అగణిత, గంగాధర, నిను మించిన, నవగ్రహాలు, తిల్లాన భామాకలాపం, దశావతారాలు, నమోనాధ అంశాలను హిమగిరి, లాస్య, తేజశ్రీ, అదితి, వైష్ణవి, లక్ష్మి ప్రసన్న, తన్వి, బిందు ప్రియా, నేత్ర , శ్రీహిత, సహస్ర, సిరి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



-నేరేడుచర్ల, జనవరి 11( నిజం చెపుతాం న్యూస్): నేడు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నేరేడుచర్ల మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం హైదరాబాద్ నుంచి హెలిక్యాప్టర్ ద్వారా బయలు దేరిన మంత్రి 9 30 కి నేరేడుచర్లకు చేరుకుంటారు. అనంతరం మండలం, పట్టణంలో పర్యటించి 18.57 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. దీంతో పాటు మండలంలోని కల్లూరు గ్రామంలో కొనసాగుతున్న రాష్ట్ర గ్రామీణ క్రీడాస్థాయి కబడ్డీ పోటీలను సందర్శించి క్రీడా కారులను ప్రోత్సహించనున్నారు. అనంతరం 12:15కి తిరిగి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు.

## గణేష్ నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో 19వ వార్షికోత్సవం, సుదర్శన యాగం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి, పిల్లి నాగరాజు టిఆర్ఎస్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 11 (నిజం చెబుతాం)ఉప్పల్ గణేష్ నగర్ లోని శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయస్వామి దేవాలయం19వ వార్షికోత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం 19వ సుదర్శన యాగం ఘనంగా నిర్వహించారు. సుదర్శన యాగంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్వయంభూ సంజీవని ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆలేరు జడ్పిహెచ్ఎస్ లో పీడి పూల నాగయ్య ఉద్యోగ విరమణ సభ ఏర్పాటు



ఆలేరు జనవరి 11 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఫిజికల్ డైరెక్టర్ పూల నాగయ్య ఉద్యోగ విరమణ సభ ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు అతిధులు ఘనంగా వీడ్కోలు అభినందన సభ నిర్వహించారు.ఇట్టి సభలో స్థానిక ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల అధ్యక్షత వహించారు. ఈ సభ కు ముఖ్యఅతిథిగా మంద సోమరాజు రిటైర్డ్ ఉపాధ్యాయులు హాజరై మాట్లాడుతూ పూల నాగయ్య క్రీడల విషయంలో మరియు సాంఘిక సాంస్కృతిక విషయాలలో ఆలేరు ప్రాంతంలో ఎంతో మందిని తన శిష్యులుగా తయారు చేసుకుని గొప్ప వ్యాయామ ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ నాగయ్య స్నేహశీలిగా మంచి ఉపాధ్యాయినిగా మాతో ఇన్ని రోజులు గడిపిన జ్ఞాపకాలను పెనవేసుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథి వట్టెపు వెంకటేశ్వర్లు, వట్టేపు కుమార్ లు పాల్గొని అభినందనలు తెలియజేశారు.పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి నాగయ్య దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పోరెడ్డి రంగయ్య నిర్వహించారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన ఇ సి నగర్ నూతన సంక్షేమ కార్యవర్గం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జనవరి 11( నిజం చె బు తా ం )చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ నూతన కార్యవర్గం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కా ర్యా ల య ం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కమిటీకి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్ గౌడ్,వైస్ ప్రెసిడెంట్ పద్మిని, కార్యదర్శి జగ్గ రాజు , కోశాధికారి ఇందిరా ఆనంద్ గౌడ్, బిక్షపతి, సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కనిపిస్తే కబ్జానే బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 11 (నిజం చెబుతాం)బోడుప్పల్ 13వ డివిజన్ సర్వే నంబర్ 63/1 మల్లన్న గుడి నుండి మాణిక్చంద్ చౌరస్తా పోయె ప్రధాన రహదారి హెచ్ పి పెట్రోల్ బంక్ వెనుకాల నాన్ వెజ్ మార్కెటకు ఆనుకొని కోట్ల విలువగల ప్రభుత్వ భూమి ఓ ప్రజా ప్రతినిధి ఆధ్వర్యంలో కబ్జా అంటూ స్థానికులు ఆరోపిస్తున్నారు ప్రజ ప్రయోజనాల కోసం ప్రభుత్వం,అధికారులు పనిచేస్తారనే మాట కంటి చూపు మేరలో కనిపించడం లేదు.రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో . అధికారం ఏ పార్టీ ఉంటే ఆ నేతలకు వంత పాడడమే ప్రభుత్వ అధికారుల విధిగా మారినట్లు స్పష్టమవుతున్నది.ప్రభుత్వ భూములను ఆసరాగా చేసుకొని పట్టా భూములను కొనుగోలు చేసి రియల్? వ్యాపారం సాగిస్తున్నారు. మరికొంత మంది వ్యాపారులు అధికారులను ప్రభావితం చేసే రాజకీయ నేతల అండదండలతో ఏకంగా ప్రభుత్వ భూములను కొనుగోలు చేస్తున్నారు.అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి పట్టా భూములుగా మార్చుకుంటున్నారు. నేడు అదే అధికారులు ఏ పార్టీ నేతలకు కొమ్ముకాస్తున్నారో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు

## గాదె మధుసూదన రెడ్డికి అభినందన వెల్లువ

బాపట్ల ( నిజం చెపుతాం)వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డిని నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల నాయకులు కలసి అభినందనలు తెలియజేసి దృశ్యాలువ,పూలమాలలతో సత్కరించారు ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని కార్యకర్తలను నాయకులను ఏకతాటిపై నడిపించి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని,పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ని మరల ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఆయన కలిసిన వారిలో పర్చూరు మండల పార్టీ అధ్యక్షులు కటారి అప్పారావు,లంక శివ, చినగంజం సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆసోది బ్రహ్మారెడ్డి, రామకృష్ణారెడ్డి,చెరుకూరి ఎంపీటీసీ సభ్యులు వీరయ్య, నాగులపాలెం పార్టీ నాయకులు శేషగిరి మరియు వివిధ గ్రామాల ప్రజలు ఉన్నారు.

## సినిమా థియేటర్లలో పార్కింగ్ రుసుములు, టికెట్ ధరలపై నియంత్రణ ఏది?

**-చర్యలు తీసుకోవాలని బిసి సంఘం అధ్యక్షుడు సిద్ధం రాజు ముదిరాజ్ డిమాండ్**

మిర్యాలగూడ జనవరి 11 (నిజం చెపుతా%శీ% న్యూస్)మిర్యాలగూడ: సినిమా థియేటర్లలో పార్కింగ్ రుసుములు వసూలు చేయడంపై తెలంగాణ బిసి సంఘం అధ్యక్షుడు సిద్ధం రాజు ముదిరాజ్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిషేధం ప్రకటించినప్పటికీ, మల్టీప్లెక్సులు మరియు సినిప్లెక్సులు జిల్లా స్థాయి, మండల స్థాయిలో కూడా పార్కింగ్ ఫీజు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని విమర్శించారు.ఇది ప్రజా వ్యతిరేక చర్యగా అభివర్ణించిన సిద్ధం రాజు, సబ్ కలెక్టర్ వెంటనే దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్తగా విడుదలయ్యే సినిమాల టికెట్ ధరలను ?200కు పెంచుతున్న పరిస్థితి పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, టికెట్ ధరను కనీసం ?150కు పరిమితం చేయాలని కోరారు.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఇది జరగాల్సిన న్యాయం అని, వేగంగా స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.